విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 18 ఆగస్టు 2024 | 8 పేజీలు

గిరిజనుల అభివృద్ధే ....

ఎస్టీ కమిషన్ లక్ష్యం

- గిరిజనులు చదువుకునేలా ప్రోత్సహించండి
- పాఠశాలలు, వసతి గృహాల్లో సదుపాయాలు కల్పించండి
- పెండింగ్‌లో ఉన్న అట్రాసిటీ కేసులను వేగంగా పరిష్కరించండి
- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాతోతు హుస్సేన్

జిల్లాలోని గిరిజనుల, సంచారజాతుల అభివృద్ధికి ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ సూచించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్, తిరుపతి నగరపాలక కమిషనర్ మౌర్య, డీఆర్ఓ పెంచల కిషోర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సూర్యనారాయణలతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు.

వార్త 2లో

కోల్‌కత్తాలో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం చేసిన వారిని

కఠినంగా శిక్షించాలి

– ప్రజా సంఘాల ఆందోళన

విశాలాంధ్ర – తిరుపతి: పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజధాని కలకత్తా నగరంలో ఆర్.జి.కర్ హాస్పిటల్‌లో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసి అమానుషంగా హత్య చేసిన దుర్మా ర్గులను తక్షణమే అందరినీ అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ ,ఆంధ్రప్ర దేశ్ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య,

2

జిల్లా అభివృద్ధికి

కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయండి

ప్రతి సంవత్సరం వృద్ధి రేటు పెరిగేలా ప్రణాళికలు : కలెక్టర్

విశాలాంధ్ర –చిత్తూరు : వికసిత్ ఆంధ్ర 2047 లో భాగంగా జిల్లా అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరము నందు వికసిత్ ఆంధ్ర 2047లో భాగంగా కార్యాచరణ ప్రణాళికల రూపకల్పనపై జిల్లాలోని వివిధ సంబందిత జిల్లా శాఖల అధికారులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

2

ఘనంగా ఏపీయూడబ్ల్యూజే వార్షికోత్సవం

జర్నలిస్టులు ఐక్యమత్యంగా ఉండడమే యూనియన్‌కు బలం

- ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవంలో చిత్తూరు కలెక్టర్

చిత్తూరులో : పాత్రికేయలంతా కలిసి కట్టుగా ఐక్యమంతంగా ఉండటమే యూనియన్‌కు ప్రధాన బలమని చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. (ఏపీయూడబ్ల్యూజే) ఆంధ్రప్రదేశ్ యూని యన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 67వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించు కొని చిత్తూరు కలెక్టర్ ఛాంబర్‌లో ఏపీ యూడ బ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం నేపథ్యంలో జిల్లా కన్వీనర్ ఎం.లోకనాథన్,

2

తిరుపతిలో : తిరుపతిలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) 67వ వార్షికో త్స వాలు ఘనంగా జరిగాయి. యూనియన్ కార్యాలయంలో వ్యవ స్థాపకులు మానికొండ చలపతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.

2

జగన్‌కు దళితుల గురించి

మాట్లాడే హక్కు లేదు

– డొక్కా

8

భూ కబ్జాలపై

సీబీఐ విచారణ జరపండి

కేంద్ర భద్రత చట్టాన్ని

వెంటనే అమలుచేయాలి

వివరాలు ... 3లో

ఘనంగా ఏపీయూడబ్ల్యూజే వార్షికోత్సవం

(మొదటి పేజీ తరువాయి) అనంతరం జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పి. నరేంద్ర మాట్లాడుతూ 67 సంవత్సరాలుగా జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏపీయూడబ్ల్యూజే చేసిన కృషి ఎనలేనిది అన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్లడంతో పాటు అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. భవిష్య త్తులో కూడా అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడి టేషన్లు, ఇళ్ల స్థలాల సాధన కోసం యూనియన్ ముందుండి పోరాడుతుంది అన్నారు. ఈ కార్యక్ర మంలో ఏపీయూడబ్ల్యూజే ఆర్గనైజింగ్ కార్య దర్శి మబ్బు నారాయణ రెడ్డి, సహాయ కార్యదర్శులు నరసిం హారెడ్డి, పద్మనాభం, జోసెఫ్, కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ,బి.రాజు, శ్రీరాజు, సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు. ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గిరి బాబు, జిల్లాఅధ్యక్షకార్యదర్శులురాధాకృష్ణ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యమత్యంగా ఉండడమే యూనియన్‌కు బలం

(మొదటి పేజీ తరువాయి) చిత్తూరు ప్రెస్‌క్లబ్ కమిటీ సంయుక్త ఆధ్వ ర్యంలో పాత్రికేయుల సమక్షంలో కలెక్ట ర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ దశాబ్దాల చరిత్ర ఉన్న ఏపీయూడబ్ల్యూజే నాయకుల పోరాటాలు మరిచిపోలేని ఉన్నారు చిత్తూరు జిల్లాలో పాత్రికేయుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పాత్రికేయులకు ఎలాంటి సమస్యలు వచ్చినా అందుబా టులో ఉండి వాటిని పరిష్కరిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ప్రెస్ క్లబ్ కార్యదర్శి అశోక్ కుమార్, ఉపాధ్యక్షుడు మహేష్, సంయుక్త కార్యదర్శి షకీల్, కోశాధికారి పవన్, సీనియర్ జర్నలిస్టులు వీర రాఘవులు నాయుడు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ కమిషన్ లక్ష్యం

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: గిరిజనుల అభ్యు న్నతి కొరకు జిల్లాలో అమలు చేస్తున్న కార్యక్రమాలు, జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న రెవెన్యూ, అట్రాసిటీ తదితర సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులకు సూచనలి చ్చారు. అంతకు మునుపు జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్న జాతోతు హుస్సేన్‌కు కలెక్టర్ వెంకటేశ్వర్ సాదర స్వాగతం పలికారు. గిరిజనుల అభ్యున్నతి, ఎదుగుద లకు జాతీయ ఎస్టీ కమిషన్ కృషి చేస్తోందని జాతోతు హుస్సేన్ అన్నారు. ప్రధాని మోదీ ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ పలు పదవులను అప్పగించారని తెలిపారు. అందులో భాగంగానే ఎస్టీ అయిన తనకు జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్‌గా బాధ్యతలు అప్పగించారని అన్నారు. ఎస్టీ కమిషన్ గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం పని చేస్తుందని అన్నారు. గిరిజన ప్రాంతాలలో ఎవరైనా చదువుకోని వారు ఉంటే వారిని గుర్తించి వారిని చదువుకునేల ప్రోత్సహించే విధం గా గిరిజన ప్రాంతాలలో క్యాంపెయిన్ చేపట్టాలని గిరిజన సంక్షేమ అధికారికి సూచించారు. అలాగే గిరిజన, ఏకలవ్య హాస్టళ్లలో విద్యార్థులకు రక్షిత తాగునీరు, పారిశుధ్యం, పరిశుభ్రమైన ఆహారం మెనూ ప్రకారం అందించాలని అన్నారు. జిల్లాలోని గిజనులకు సంబంధించిన మఠం భూములకు రక్షణ కల్పించాలని అధికారులకు సూచించారు. తిరుపతిలో గిరిజన భవన్‌ను అధికారులు అన్ని సదుపాయాలతో, అన్ని హంగులతో తీర్చి దిద్ది గిరిజన సంఘాలకు అప్పగించా లన్నారు. ఈ కార్యక్ర మంలో గిరిజన సంఘ నేతలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయండి

(మొదటి పేజీ తరువాయి) ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్ ఆంధ్రప్రదేశ్2047 దిశగా జిల్లాకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికలను 12 అంశాల ప్రాతిపథికన రూపొందించాలని జిల్లా స్థాయిలో వ్యవసాయ అనుబంధ రంగాలు, పరిశ్రమలు, సేవారంగం వారీగా సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, డ్వామా పి డి రాజశేఖర్, పి ఆర్,ఆర్ బి,ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఇ లు, చంద్రశేఖర్,ఉమా మహేశ్వర రెడ్డి, విజయకుమార్ సిపిఓ సాంబశివారెడ్డి, జిల్లా వ్యవసాయ,ఉద్యాన వన, పశు సంవర్ధక శాఖల అధికారులు మురళి కృష్ణ , మధుసూదన్ రెడ్డి డాక్టర్ ప్రభాకర్, డి ఇ ఓ దేవరాజులు, సమగ్ర శిక్ష ఏ పి సి వెంకటరమణ రెడ్డి, డి ఆర్ డి ఎ పి డి తులసి, జెడ్‌పిసిఈఓ గ్లోరియ ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫోరం లేక మండల సమావేశం వాయిదా!

విశాలాంధ్ర - పుంగనూరు: మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహి స్తున్నట్లు ప్రజాప్రతినిధులకు మండలంలోని అధికారులకు ఇన్చార్జి ఎంపీడీవో అబ్దుల్ రహీం సమాచారం ఇవ్వడం జరిగింది శనివారం రోజున సమావేశం నిర్వహించడం కోసం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో ఏర్పాట్లు చేయడం జరిగింది వైయస్సార్ పార్టీకి చెందిన వారే ఎంపీ పీ జడ్పిటిసి ఎంపీటీసీలు సర్పంచులు కావడంతో ఈ సమావేశాన్ని జరగని వ్వకుండా అడ్డుకుంటామని తెలుగుదేశం పార్టీ శ్రేణుల నుండి సమాచారం ఉందని గ్రహించిన పుంగనూరు రూరల్ సిఐ రాంభూపాల్ మండల ప్రజా పరి షత్ కార్యాలయం చుట్టూ భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. మం డల కార్యాలయానికి సంబంధించిన వారుకాకుండా ఏ ఒక్కరిని రానివ్వకుండా పోలీసు లు ప్రత్యేక చర్యలు చేపట్టినారు టిడిపి వారు ఘర్షణకు వస్తారని తెలుసుకున్న ఎంపీపీ జడ్పిటిసి సర్పంచులు ఎంపీటీసీలు ఏ ఒక్కరూ సమావేశానికి రాకపో వడంతో ఎంపీడీవో అబ్దుల్ రహీం ఫోరం లేదని మండల సర్వసభ్య సమావే శాన్ని వాయిదా వేస్తున్నామని ఆయన పేర్కొన్నారు మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డితో చర్చించి పది రోజుల తర్వాత మరల నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

22న వాహనాల వేలం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ఎక్సైజ్ నేరం కింద పట్టుబడిన ద్విచక్రవాహనానికి వేలం నిర్వహించనున్నట్లు తిరుపతి రూరల్ సెబ్ ఇన్‌స్పెక్టర్ జి.భీమలింగ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22న తిరుపతి ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ఎమ్మార్ పల్లిలోని తిరుపతి రూరల్ సెబ్ స్టేషన్ వద్ద వేలం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్నవారు తిరుపతి రూరల్ సెబ్ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

కఠినంగా శిక్షించాలి

(మొదటి పేజీ తరువాయి) మహిళా సమాఖ్య నగర కార్యదర్శి ఎన్ మం జుల డిమాండ్ చేశారు . తిరుపతి రుయా హాస్పిటల్ వద్ద జూనియర్ డాక్టర్లు చేస్తున్న ఆందోళనకు సంఘీభావం తెలిపిన ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె.రాధాకృష్ణ , ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచల య్య, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర కార్యదర్శి ఎన్.మంజుల ఈ సంద ర్భంగా మాట్లా డుతూ మానవత్వం కోల్పోయే పద్ధతులలో కోల్కతాలో జరిగిన అత్యాచార ఘటన కనిపిస్తుం దని ఇది సభ్య సమాజం తలదిం చుకునే విధంగా ఉందని వారు ఆవేదన చెందారు ఎందరో అనారోగ్యాలకి ఆరోగ్యం అందిస్తూ కొత్త జీవితాన్ని ప్రసాదించే డాక్టర్ అమ్మను అదే హాస్పిటల్లో రెస్ట్ తీసుకుంటున్న డాక్టర్ పై అత్యాచారం చేసి అత్యంత దారుణంగా హత్య చేసిన కిరాతక మానవ మృగాలను నడిరోడ్డుపై ప్రజలందరూ చూస్తుండగా డాక్టర్ అమ్మ ప్రైవేటు పార్ట్ ఎలాగైతే ఛిద్రం చేసారో అలాగే ఆ దుర్మార్గుల మర్మాంగాలను కూడా కోసి కాళ్లు చేతులు విరి చేసి సమాజంలో వదిలేయాలని వారు డిమాండ్ చేశారు. వైద్య నారాయణో హరి అంటారు పెద్దలు అలాంటి దేవుడు లాంటి దేవత మూర్తి అయిన డాక్టర్ అమ్మ ను ఇలా దారుణంగా హత్య చేయడం దీని వెనక ఎవరెవరున్నారో వారందరినీ వెలుగులోకి తీసుకురా వాల్సిన బాధ్యత మహిళా ముఖ్యమంత్రిగా ఉన్న పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పై ఉందని వారు డిమాండ్ చేశారు నిజంగా మమతా బెనర్జీ స్త్రీ అయితే తోటి ఆడ బిడ్డకు జరిగిన అన్యాయంపై అక్కడి ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రచారంలో ఉన్న సంజయ్ ని మాత్రమే కాకుండా మిగిలిన వారందరినీ కూడా చట్టప్రకారం అరెస్టు చేసి వారికి తగిన విధంగా ప్రజల సమక్షంలో శిక్షించాలని వారు కోరారు గతంలో దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ఒక అమ్మాయి పై జరిగిన అత్యాచార ఘటనపై దిశా చట్టం తీసుకొచ్చారు చట్టాలు ఎన్ని వస్తున్నా హంతకులకు నేరస్థులకు చుట్టాలుగా మారిపోతున్నా యే తప్ప చట్టాలు ఏమాత్రం హంతకులను శిక్షించే పద్ధతులలో లేకపోవడం అత్యంత బాధాకరమన్నా రు అందుకోసమే కలకత్తాలో జరిగిన జూనియర్ డాక్టర్ అత్యాచారం పై హత్యపై అరెస్టులు విచారణలు జైలుకు పంపడం లాంటి వాయిదా పనులు చేయకుండా తక్షణమే ప్రజల ముందు నిలబెట్టి దేశంలో మరెవ్వ రు ఇలాంటి ఘటనలకు పూనుకోకుండా ఉండే విధంగా భయకంపితులు అయ్యే పద్ధతులలో వారికి శిక్షలు ఉండాలని ఆ శిక్షలు పడే అంతవరకు పోరాటం కొనసాగాలని వారు డిమాండ్ చేశారు ఈరోజు తిరుపతి రుయా హాస్పిటల్ ఆవరణంలో అన్ని హాస్పిటల్స్ జూనియర్ డాక్టర్లు స్పందించి చేస్తున్న పోరాటానికి అభినందనలు తెలియజేస్తూ సంపూర్ణ సంఘీభావాన్ని తెలిపారు. ఈ పోరాటం ఆగదని హంతకులను శిక్షించేంత వరకు కొనసా గాలని వారు ఆకాంక్షించారు. ఈ నిరసన కార్యక్రమంలో సి రత్నమ్మ , మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్టు యూనియన్ జిల్లా కార్యదర్శి పి.మహేంద్ర సెక్యూరిటీ గార్డులు తదితరులు పాల్గొన్నారు.

ఏఐటియుసి జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయండి : ఎన్ డి రవి పిలుపు



విశాలాంధ్ర - తిరుపతి : సెప్టెంబర్ 1.2.3 తేదీలలో 3 రోజులపాటు ఆంధ్రప్రదేశ్.మన రాష్ట్రం విశాఖపట్నంలో జరిగే ఏఐటియుసి జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయాలని అందుకోసం జిల్లా వ్యాప్తంగా హమాలీ వర్కర్స్ యూనియన్ సన్నాహక సమావేశంలో నిర్వ హిస్తోంది అందులో భాగంగా హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కి ంగ్ ప్రెసిడెంట్ ఎన్ డి రవి. జిల్లా నాయకులు జె.వ.చలపతులు హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలీ వర్కర్స్ చాలా సమస్యలతో సతమతమవుతున్నారని అనేక అనారోగ్యాల పాలవు తున్నారని ప్రభుత్వం నుండి వీరికి ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని 40 సంవత్సరాలకే ముసలితనంతో కుటుంబాలు రోడ్ల పాలవు తున్నాయని ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు హమాలి కార్మికు లకు అందడం లేదని అందుకోసం ఎర్రజెండా ఏఐటియుసి అండతో పోరాటాలకు హమాలి కార్మికులను సిద్ధపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకోసం ఏఐటియుసి సెప్టెంబర్ 1 నుండి మూడు రోజుల పాటు విశాఖపట్నంలో జరుగుతున్న జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయాలని జాతీయ సమితి సమావేశాల్లో దేశవ్యాప్తంగా హమాలీ కార్మికులకు సంక్షేమ చట్టం సాధనకై పోరాట కార్యక్రమాన్ని రూపొందించాలని అందుకోసం సెప్టెంబర్ మూడవ తేదీన విశాఖపట్న లో జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున హమాలీ కార్మికులు కదలి రావాలి అనేవారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబు నాయకులు సుబ్రహ్మణ్యం. భాష . కుమార్. వెంకటేష్.తదితరులు పాల్గొన్నారు.

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

బ్రాంచి ఆఫీస్: షేప్స్ షాపింగ్ మాల్ పైన, ఆల్ ఇండియా రేడియో స్టేషన్ ఎదురు, తిరుపతి-517501

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు) See rule 8(1)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 పరిధిలో ఈ క్రింది సంతకందారు మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుండి MRHFL గా పరిగణించబడి), కార్పొరేట్ ఆఫీస్ యూనిట్ నెం:203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య కార్పొరేట్ పార్క్, అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్ రోడ్, కుర్లా (పశ్చిమ) ముంబై-400 070, మహారాష్ట్ర, ఇండియా వద్ద మరియు బ్రాంచి ఆఫీస్ డి.నెం.5-4-134/ఎ3, 2వ అంతస్తు, జెబి ప్లాజా, ప్రకాశం బజారు, నల్గొండ-508001 వద్ద కలిగియున్న సంస్థ అధీకృత అధికారిగా మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క 3వ రూలుతో కూడిన సదరు చట్టం 13(12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో ఈ క్రింది ప్రతి ఖాతాకు ఎదురుగా సూచించిన మొత్తమును చెల్లించవలసినదిగా సంబంధిత రుణగ్రహీత/లును సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీలలో డిమాండ్ నోటీసు/లు జారీ చేసినారు. రుణగ్రహీత/లు సదరు మొత్తమును తిరిగి చెల్లింపు చేయుటలో విఫలమైనారు. కనుక రుణగ్రహీత/లు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా సదరు చెప్పిన నియమావళి యొక్క రూలు 8 తో కూడిన దసరు చట్టం 13 (4) విభాగం పరిధిలో అతనికి / ఆమెకు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తి / ఆస్తులను క్రింది సంతకందారు ప్రతి ఖాతా ఎదురుగా తెలిపిన తేదీన స్వాధీన పరచుకొనినారు. రుణగ్రహీత / లుకు ప్రత్యేకంగాను మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు అట్టి లావాదేవీలు ఏవైనను మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి లోను అగ్రిమెంటు ప్రకారం చెల్లించవలసిన మొత్తము మరియు అందుపై వడ్డీ చెల్లింపునకు లోబడి మాత్రమే నిర్వర్తించవలెను. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు సదరు చట్టం 13వ విభాగం (8)వ ఉప-విభాగం నియమావళి పరిధిలో తగిన సమయం లభించునని రుణగ్రహీతలకు సూచించబడినది.

వ.నెం.1, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESSRT00938988/1194380, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా: శ్రీ రెడ్డి జనార్ధన్, తండ్రి: రెడ్డియ్య / శ్రీమతి రెడ్డి రాజ్యలక్ష్మి & సర్వే నెం.161, డోర్ నెం.1-20, కడలూరు, టెంపుల్ దగ్గర, తడ, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524121, **హామీదారు పేరు మరియు చిరునామా:** శ్రీ పి.శంకర్ & సర్వే నెం.161, డోర్ నెం.1-122, సత్యవీడు, ఆంధ్రప్రదేశ్-517588, ఫోన్ నెం:6374045585 **డిమాండ్ నోటీసు తేది:** 05-08-2023, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,22,516/- (ఒక లక్ష ఇరవైరెండువేల ఐదువందల పదహారు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**12-08-2024, స్థిరాస్తి వివరములు: ఏపి, నెల్లూరు, టెంపుల్ తడ దగ్గర, కడలూరు, డోర్ నెం.1-20, సర్వే నెం.161నకు **హద్దులు:** తూర్పు: వి.మనోహర్ గారి ఇల్లు, పడమర: వీధి, ఉత్తరం: ఆర్.దయాకర్ గారి ఇల్లు, దక్షిణం: ఆర్.సురేష్ గారి ఇల్లు.

వ.నెం.2, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESSRT00921812/ 1108936, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా:- శ్రీ రెడ్డి సురేష్, తండ్రి: రెడ్డియ్య / శ్రీమతి రెడ్డి శ్రావణి & సర్వే నెం.161, డోర్ నెం.2-384, కడలూరు, టెంపుల్ దగ్గర, తడ, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524121, **హామీదారు పేరు మరియు చిరునామా:** శ్రీ తొట్టంబేడు బాబు & సర్వే నెం.161, డోర్ నెం.2-384, ఊచూరు, దొరవారిసత్రం, ఆంధ్రప్రదేశ్-524121, ఫోన్ నెం:9030912947 **డిమాండ్ నోటీసు తేది:** 09-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,27,756/- (ఒక లక్ష ఇరవైఏడువేల ఏడువందల యాభైఆరు రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**12-08-2024, స్థిరాస్తి వివరములు: ఏపి, నెల్లూరు, టెంపుల్ తడ దగ్గర, కడలూరు, డోర్ నెం.2-384, సర్వే నెం.161నకు **హద్దులు:** తూర్పు: కిలివేటి పోలయ్య గారి ఇల్లు, పడమర: వీధి, ఉత్తరం: వేలూరు మనోహర్ గారి ఇల్లు, దక్షిణం: వీధి.

వ.నెం.3, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESSRT00993174/ 1271966, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా:- శ్రీ ఈలవూరు మునిశేఖర్, తండ్రి: చంద్రయ్య / శ్రీమతి ఈలవూరు విజయలక్ష్మి, సర్వే నెం.18-3, డోర్ నెం.2-184, స్కూలు దగ్గర, తడ, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524401, **హామీదారు పేరు మరియు చిరునామా:** శ్రీ యకసిరి సుబ్రమణ్యం & సర్వే నెం.18-3, డోర్ నెం.3-68, తడ కండరిగ, ఆంధ్రప్రదేశ్-524401, ఫోన్ నెం:9642789275 **డిమాండ్ నోటీసు తేది:** 09-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,98,719/- (ఒక లక్ష తొంభైఎనిమిదివేల ఏడువందల పంథొమ్మిది రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**12-08-2024, స్థిరాస్తి వివరములు: ఏపి, నెల్లూరు, తడ, స్కూల్ దగ్గర, డోర్ నెం.2-184, సర్వే నెం.18-3నకు **హద్దులు:** తూర్పు: ఇ.నసీర్ కుమార్ గారి ఇల్లు, పడమర: వీధి, ఉత్తరం: వీధి, దక్షిణం: వీధి.

వ.నెం.4, అగ్రిమెంట్ నెం./ఫిన్ నెం. XRESSRT00938947/ 1179844, రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా:- శ్రీ తడ వెంకటేశ్వర్లు, తండ్రి: తిరుపాల్ / శ్రీమతి తడ హైమావతి & సర్వే నెం.207/1, డోర్ నెం.1-94, చేనిగుంట, గుడి దగ్గర, తడ, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524401, **హామీదారు పేరు మరియు చిరునామా:** శ్రీ కొల్లపట్టు వెంకటేశ్వర్లు &సర్వే నెం.207/1, డోర్ నెం.1-94, చేనిగుంట, గుడి దగ్గర, తడ, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్-524401, ఫోన్ నెం:7036463070 **డిమాండ్ నోటీసు తేది:** 09-11-2022, డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం: రూ.1,13,661/- (ఒక లక్ష పదమూడువేల ఆరువందల అరవైఒక్క రూపాయలు) **స్వాధీన పరచుకున్న తేది:**12-08-2024, స్థిరాస్తి వివరములు: ఏపి, నెల్లూరు, తడ, గుడి దగ్గర, చేనిగుంట, డోర్ నెం.1-94, సర్వే నెం.207/1నకు **హద్దులు:** తూర్పు: కె. చంగయ్య గారి ఇల్లు, పడమర: కె. సుబ్బరామయ్య గారి ఇల్లు, ఉత్తరం: వీధి, దక్షిణం: కె.మణి గారి ఇల్లు.

స్థలం: తిరుపతి సం/- అధీకృత అధికారి
తేది: 12-08-2024 M/s. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కేంద్ర భద్రత చట్టాన్ని వెంటనే అమలుచేయాలి

డాక్టర్‌పై అత్యాచారం చేసిన వారిని ఉరితీయాలి - ఆడబిడ్డల రక్షణ కొరకు కఠినచట్టాలు చేయాలి

విశాలాంధ్ర - పుంగనూరు: ఏఐఎస్ఎఫ్ జిల్లా కో కన్వీనర్ మున్నా పశ్చిమబెంగాల్ రాష్ట్రం కలకత్తాలో జరిగిన అత్యాచార ఘటనపై ఆయన శనివారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సం దర్భంగా మున్న మాట్లాడుతూ దేశానికి వైద్య సేవలు అందిస్తున్న వైద్యులకు అధికారపక్షం రక్షణ కల్పించలే కపోవడం సిగ్గుచేటు అన్నారు. రోజు రోజుకి ఆడబిడ్డ లపై కామాంధుల వలన అత్యాచారాలు అధికమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోక పోవడం చాలా బాధాకరమన్నారు కోల్కతా మెడికో విద్యార్థి అత్యాచార ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి! ఇటువంటి ఘోరాలు పునరావృత్తం కాకుండా మహిళల భద్రతకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్ట చర్యలు తీసుకోవాలి. కలకత్తాలోని ఆర్ జి కర్ ప్రభుత్వ వైద్య కళాశాల మెడికో విద్యార్థి హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనమయ్యింది. శుక్రవారం అర్ధరాత్రి వరకు విధులు నిర్వర్తించి, విశ్రాంతి తీసుకుందామని సెమినార్ హాల్ కి వచ్చిన యువతి ఉదయానికి అర్ధనగ్న దయంతో శవమై కనిపించింది. ఆమెపై దారుణంగా హత్యాచారం జరిగిందని చెప్పడానికి మెడ ఎముక కళ్ళ నుంచి కారిన రక్తం శరీరం అంతా నల్లటి మచ్చ ప్రైవేట్ పార్ట్ నుంచి రక్తం ఇది కేవలం ప్రారంభ నివేదిక! నొప్పిని ఊహించగలరా, ఆమె కోసం నిలబడండి. నర హంతకులను నడిరోడ్డుపై ఉరితీయాలి. ప్రతి ఒక్కరూ చేసే పోరాటానికి మద్దతిస్తూ వారి కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వాలు మహిళ లకు రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వాలు తీరు మారే విధంగా ఖండించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు ఇప్పటికైనా ఆడబిడ్డల రక్షణ కొరకు కఠినమైన చట్టాలు చేసి అలాంటి కామాంధులను ఏకపక్షంగా ఉరితీయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

మహిళా డాక్టర్ అత్యాచారంపై నిరసన

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు హాస్పిటలకు సంబంధించిన డాక్టర్లు శనివారం రోజున ఎన్ఎస్పేటలో గల వైద్యశాల ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి కలకత్తాలో ఒక డాక్టర్ పై జరిగిన అత్యాచార ఘటన ను ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ కలకత్తాలో ఒక డాక్టర్ డ్యూటీ చేసి విశ్రాంతి కొరకు ఒక గదిలో ఉంటే కామాంధులు ఆ డాక్టర్‌పై అత్యాచారం చేసి మృతి చెందడానికి కారణం కావడం జరిగింది ఇలాంటి ఘటనలు తరచూ దేశవ్యాప్తంగా జరుగుతూ ఉంటే కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు మాత్రం చోద్యం చూస్తున్నాయి గాని కఠినమైన చట్టాలు చేసి కామాంధులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమన్నారు ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి కాబట్టి ఇప్పటికైనా కఠినమైన చట్టాలు చేసి అటువంటి వారిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు అదేవిధంగా డాక్టర్స్ కు దేశవ్యాప్తంగా భారత ప్రభుత్వం రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు బాధ్యత కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకొని వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

వైద్యురాలిపై జరిగిన ఘటనకు నిరసనగా

పిహెచ్‌సి వైద్య సిబ్బంది ధర్నా

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలోని బొమ్మసముద్రం పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది న్యాయం కోసం నిరసన తెలుపుతూ సమాజంలో డాక్టర్ల పట్ల అనుచిత ప్రవర్తన ఖండిస్తూ వైద్యుల సమస్యల కోసం వాటిని పరిష్కారం కోసం తెలుగు నాడు ప్రభుత్వం హెల్త్ మెడికల్ అసోసియేషన్ ముందు ఉంటుందని తెలిపారు, కలకత్తాలో జరిగిన ఒక ట్రైని డాక్టర్‌ని రేప్ చేసి చంపిన సంఘటనపై తీవ్రంగా ఖండిస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ రశ్మిత సిబ్బంది స్టాఫ్ నర్సు సరస్వతి మరియు తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

స్కూలు బస్సులపై కేసు నమోదు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణ పరిధిలో ప్రైవేటు పాఠశా లలు, కళాశాలలకు చెందిన తొమ్మిది బస్సులపై కేసులు నమోదు చేసినట్లు మోటారు వాహన తనిఖీ అధికారి బి.దామోదర్ నాయుడు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తి పట్టణ పరిధిలో మూడు రోజుల పాటు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు బస్సులు తనిఖీ చేశామన్నారు. ఇందులో ఐదు బస్సులు విద్యార్థులను పరిమితికి మించి తీసుకువెళ్లడం... రెండు బస్సులు డ్రైవర్లకు సరైన లైసెన్స్ లేకుండా అంటే ఐదు సంవత్సరాల అనుభవం లేకుండా నడుపుతున్నట్లు గుర్తించామన్నారు. ఇక మరో రెండు బస్సులకి ట్యాక్స్ చెల్లించకుండా తిరుగుతున్నట్లు గుర్తించి కేసులు నమోదు చేసినట్లు దామోదర్ నాయుడు తెలిపారు. ఈ కేసుల ద్వారా టాక్స్, పెనాల్టీలు రూపేణా రూ.70,400 వసూలు చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ తనిఖీలలో చాలా బస్సులలో విద్యార్థులను పరిమితికి మించి తరలిస్తున్నట్లు గుర్తించామని... ఈ విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాలు గమనించి విద్యార్థుల సంఖ్యను అనుసరించి సరిపడా బస్సులు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ తనిఖీలు ఇకముందు కూడా కొనసాగు తాయన్నారు. ఎవరైనా సరియైన రికార్డ్స్ లేకుండా, అనుభవం లేని డ్రైవర్లచే పాఠశాల బస్సులను నడిపినట్లు గమనిస్తే ఆ వాహనాలను నిర్బంధించడం జరుగుతుందన్నారు. పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నియమ, నిబంధనలు అనుసరించి వాహనాలు నడిపి విద్యార్థులను క్షేమంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలని ఆయన కోరుకున్నారు. లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర - గూడూరు : గుడూరు పట్టణం లోని గమళ్ల పాలెం ప్రాంతంలో ఉన్న ఓం శ్రీ సాయి రాం వృద్ధాశ్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పది అన్నారు. ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. యువత సేవా కార్యక్రమాలు వైపు దృష్టి సారించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వహుకురాలు కళ్యాణి , తదితరులు పాల్గొన్నారు.

భాషా సామర్థ్యాల పెంపునకు కృషిచేయాలి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న తెలుగు భాష పైవిద్యార్థుల్లో దాగిన సృజనాత్మక భాషా సామర్థ్యాలను వెలికి తీసేలా తరగతి గదిలో పాఠ్యబోధన సాగాలని మండల విద్యాశాఖ అధికారులు కె రవీంద్రనాథ్, ఆవల ముని సుబ్రమణ్యం లు పేర్కొన్నారు. మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మూడు మండలాల సంబంధించిన తెలుగు భాష ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణా సమావేశం నిర్వహించారు, బి.ఎన్.కండ్రిగ, వరదయ్య పాలెం, సత్యవేడు ఈ మూడు మండలాల ఉపాధ్యాయులు హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన మాతృ భాష తెలుగు ఆవశ్యకతను, ఔన్నత్యాన్ని తెలుసుకునేలా భాషా సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు విషయ నిపుణులు యువశ్రీ మురళి, పురుషోత్తం, అమర్నాథ్ రెడ్డి, గిరి, గురవయ్య, నరేష్, ఏడుకొండలయ్య, లు వ్యవహరించారు సి.ఆర్.పి.ప్రసూనతో పాటు మూడు మండలాలకు సంబంధించిన తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోకులాష్టమి విజయవంతానికి తరలిరండి

- మాజీ సర్పంచ్ యాదవ సంఘం నాయకులు రమణ

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని బీమ్ గాని పల్లి పంచాయతీ మాజీ సర్పంచ్ యాదవ సంఘం నాయకులు రమణ శనివారం రోజున మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కులమతాలకు అతీతంగా నిర్వహించే శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఈనెల 26న అంగరంగ వైభవంగా నిర్వహించడం కొరకు ఆదివారం రోజున శ్రీకృష్ణ ఆలయంలో 10 గంటలకు సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ సమావేశానికి నియోజకవర్గ యాదవ సంఘం నాయకులు అలాగే స్వచ్ఛందంగా ప్రజలు కులమతాలకు అతీతంగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు ఈ సమావేశంలో అన్ని విషయాలు చర్చించుకుని అందరి అభిప్రాయాల మేరకు శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తామన్నారు.

ఉపాధ్యాయులకు స్వర్ణ నంది అవార్డులు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ఉపాధ్యాయ వృత్తికే కీర్తి తీసుకువచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 126వ జయంతి సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు స్వర్ణ నంది అవార్డులను అందజేస్తున్నట్లు అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు సరోజమ్మ తెలిపారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో శనివారం ఆ వ్యవస్థ సభ్యులు షేక్ ఖాదర్ బాషా , తుంగ యోగేష్ బాబు , షామీర్, ప్రసాద్ రాజు తదితరులతో కలిసి సరోజమ్మ మీడియాతో మాట్లాడారు. రిటైర్మెంట్ తీసుకున్న వారు, ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎవరైనా ఈ అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఈ నెల 26వ తేదీ లోపు వాట్సాప్ నెంబర్ 63029 08528కు దరఖాస్తు, వివరాలు పంపాలని సూచించారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల నిరసన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కోల్‌కత్తా లోని ఆర్‌జీకర్ ఆసుపత్రిలో జూనియర్ మహిళా డాక్టర్ పై జరిగిన దారుణ ఘటనపై శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిలో శనివారం వైద్యులు నిరసన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా వైద్యులు ప్లే కార్డులు చేత పట్టుకుని నిరసన తెలిపారు. ఓపీ సేవలు నిలిపివేశారు. అత్యవసర సేవలు మాత్రం చేశారు. మహిళా డాక్టర్ పై జరిగిన అత్యాచారాన్ని నిరసిస్తూ ర్యాలీ చేశారు. అనంతరం బాధితురాలు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండు చేశారు. ఇలాంటి సంఘటనలు దేశంలో చోటు చేసుకోవడం శోచనీయమన్నారు. శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రి ఆవరణలో పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జూనియర్ మహిళా డాక్టర్ మృతికి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

20 నుండి ఆధార్ స్పెషల్ క్యాంపులు

విశాలాంధ్ర - గూడూరు : ఈనెల 20 నుండి 24 వ తేదీ వరకు గూడూరు పట్టణ పరిధిలోని సచివాలయాల్లో ఆధార్ స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు గూడూరు పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ కార్డ్ లో బయో మెట్రిక్ అప్డేట్, కొత్తగా ఆధార్ కార్డ్ ను ఐదు సంవత్సారాలు పిల్లలకు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. 20 వ తేదీ అశోక్ నగర్, జాండ్ర వీధి, 21 వ తేదీ నరసింగ రావు పేట , తూర్పు వీధి, 22 వ తేదీ మాలవ్య నగర్ -3 , వలయా నంద పురం -1, 24 వ తేదీ సాధు పేట -1, వలయా నంద పురం -2 సచివాలయాల్లో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

మహిళా డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-చిత్తూరు: పశ్చిమ బెంగాల్ రాష్ట్రం, కలకత్తా ఆర్‌జికెఆర్ వైద్యశాలలో ఆన్ డ్యూటీ లో ఉన్న మహిళా డాక్టర్ పై అత్యాచారం చేసి అతి కిరాతకంగా హత్య చేసిన దుండగులను రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ అధికారులు వెంటనే శిక్షించాలని లేనిపక్షంలో ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని సిపిఐ జిల్లా కార్యదర్శి యస్. నాగరాజు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి కె.విజయ గౌరీ, చిత్తూరు నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు బి.కుమారి, ఏ.జమీలాబి, ఏ.కవితలు హెచ్చరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం అమలు చేస్తున్న దిశా, ఫోక్స, నిర్భయ చట్టాలను తూతూ మంత్రంగా కాకుండా నిక్కచ్చిగా నిజాయితీగా చట్టాన్ని అమలు చేస్తే ఇలాంటి సంఘటనలు జరిగేవి కావని అన్నారు. అధికార పార్టీ రాజకీయ నాయకుల మాటల విని పోలీసులు తొత్తులుగా వ్యవహరించడంవల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలీసులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

వైద్యుల ప్రాణాలు కాపాడుదాం

విశాలాంధ్ర-గంగవరం: ప్రాణం పోసే వైద్యులు దేవళ్లుతో సమానమని అభివర్ణించే రోజుల్లో కామంతో కళ్లు మూసుకు పోయి ప్రాణాలు తీయడం దారుణమని ఆరోగ్యకేంద్రం వైద్యాధి కారి శ్రీనివాసులు అన్నారు. కోల్కత్తాలో వైద్య సిబ్బంది పై జరిగిన అగత్యానికి శనివారం సీహెచ్‌ఎస్ వైద్య సిబ్బంది కేంద్రం ముందు నిరసన తెలియజేసారు. ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన తెప్పోత్సవం

విశాలాంధ్ర-కార్వేటినగరం: సంస్థానాధీశుల ప్రసిద్ధి కార్వేటినగరంలో వెలసి ఉన్న సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో టిటిడీ ఆధ్వర్యంలో శనివారం తెపోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభ మయింది. ఈ సందర్భంగా సీతా, లక్ష్మణ సమేత శ్రీ కోదండరాముల వారి మూల విరాట్‌కు పట్టు వస్త్ర సుగంధర భరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి భక్తులకు ధర్శన భాగ్యం కల్పించారు. ఉదయం 9 గంటలకు శ్రీసీతాకోదండరాముల వారి ఉత్సవ విగ్రహాలతో పాటు లక్ష్మణ, ఆంజనేయ స్వామివారి విగ్రహాలకు వేద పండితులు వేద మంత్రాల నడుమ స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై కొలువు దీర్చి పుర వీధుల్లో మంగళవాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా పుర వీధుల్లో ఊరేగించారు. అనంతరం సంస్థానాధీశులు నిర్మాణం చేపట్టి స్కంధ పుష్కరిణిలో టీటీడీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెప్పపై స్వామివారిని ప్రతిష్ఠించి మేళ, తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ వైభవంగా తెప్పోత్సవం నిర్వహించారు. స్వామివారు తెప్పపై విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సురేష్‌కుమార్. టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

హత్యాచార నిందితులను బహిరంగంగా ఉరితీయాలి

ఏఐఎస్ఎఫ్ చిత్తూరు జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర-చిత్తూరు: కలకత్తా లో హత్య చేయబడ్డ మహిళ డాక్టర్ ఆత్మకి శాంతి జరగాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చిత్తూరులోని సావిత్రమ్మ డిగ్రీ కాలేజీలో కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ కోలకత్తా నగరంలో ఉన్నటువంటి ఆర్.జి కార్ వైద్య కళాశాలలో ఈనెల తొమ్మిదవ తేదీన రాత్రి డ్యూటీలో ఉన్న ట్రైని డాక్టర్ విద్యార్థినిపై లైంగికంగా దాడి చేసి అత్యాచారం చేసి మేడ ఎముకులను విరిచి శరీరంపై విచక్షణారహితంగా దాడి చేసి కొట్టి చంపడం జరిగింది కానీ ఇంతవరకు నిందితులో ఒకర ఇద్దర పది మందా అనేటువంటి పూర్తి ఆధారాలను అక్కడ రాష్ట్రప్రభుత్వం అయితే నేమి పోలీస్ యంత్రాంగైతేనేమి బయట పెట్టకుండా నిందితులను తప్పించే పద్ధతిలో అక్కడ జరుగుతున్నది దేశవ్యాప్తంగా వైద్యులు ప్రజా సంఘాలు ప్రజలు విద్యార్థిని విద్యార్థులు విద్యార్థి సంఘాలు వామపక్ష పార్టీలు ముక్తకంఠంగా అత్యాచారం చేసినటువంటి నిందితులను బహిరంగంగా ఉరితీయాలని డిమాండ్ చేస్తున్నారు కానీ కేంద్ర మహిళా కమిషన్ మాత్రం ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదు కేవలం ఆదేశాలకు మాత్రమే పరిమితం అవుతున్నారు భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాల అవుతున్న ఇప్పటివరకు ఆ భరతమాత బిడ్డలపై లైంగిక దాడులు అత్యాచారాలు ఆగడం లేదు. కేంద్ర ప్రభుత్వాలు మాత్రం చోద్యం చూస్తున్నాయి కోల్ కత్త ఘటనపై వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి ఆర్ జి కార్ ప్రిన్సిపాల్ పైన కూడా క్రిమినల్ కేసు నమోదు చేయాలి వైద్య విద్యార్థులకు ప్రత్యేక రక్షణ చట్టాలను తీసుకురావాలి ఆ స్థానిక రాష్ట్ర ప్రభుత్వాలు వారి భద్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసి చంపిన చోట కొంతమంది రౌడీ మూకలు ఆధారాలను మాయం చేయాలని చూసే సందర్భంలో అక్కడ స్థానిక హాస్పిటల్ విద్యార్థులు వైద్య విద్యార్థినికి న్యాయం నిరసన తెలియజేస్తుంటే వారిపైన రౌడీలు మూకుమ్మడిగా దాడులు చేసి వందల మంది ట్రైనీ డాక్టర్లపై దాడులకు పాల్పడ్డారు ఆ సమయంలో అక్కడే ఉన్న పోలీసులు వారిని వదిలేసి పారిపోవడమేంటి అన్నీ అడుగుతున్నాము ఆ రాష్ట్ర సీఎం మమతా బెనర్జీ ఆ వైద్య విద్యార్థినికి న్యాయం చేయాల్సింది పోయి సాక్షాత్ ఆమే నిరసన తెలియజేస్తుంది ఇక న్యాయం చేసేది ఎవరు చర్యలు తీసుకునేది ఎవరు అంటూ ఇలా రకరకాల అనుమానాలతో దేశము మొత్తం ఆందోళన చేపడుతుంది ఇకనైనా అసలు నిందితులను గుర్తించి వారికి ఉరిశిక్ష విధించాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో ఆందోళన ఉదృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వాలకు పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలాజీ, విద్యార్థినిలు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన అవసరం: ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి

విశాలాంధ్ర-పలమనేరు: క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవస రం ప్రతి ఒక్కరిపై ఉందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి నివారణకు సంబంధించిన పోస్టర్లను పోస్టర్లను స్థానిక కార్యాలయంలో శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం క్యాన్సర్ వ్యాధిని నివారించేందుకు పలు అవగాహన కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా చేపడతోందన్నారు. క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తిస్తే నివారణ చర్యలు సాధ్యమన్నారు. అనంతరం స్థానిక బాలిక ఉన్నత పాఠశాలలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు జరిగింది. క్యాన్సర్ లో రకాలు తీసుకోవలసిన జాగ్రత్తలు చర్యలపై పత్తికొండ పి. హెచ్. సీ వైద్యులు మల్లికార్జున రెడ్డి వివరించారు. అదేవిధంగా ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు టీ. ప్రభాకర్ రావు క్యాన్సర్ కు చికిత్సలందించే ఆసుపత్రుల వివరాలను తెలియజేశారు. సెంట్రల్ యాక్షన్ కమిటీ చైర్మన్ మరియు సంఘ ప్రధాన కార్యదర్శి వి.బి.టి.రాజు క్యాన్సర్ లక్షణాలు, మొదట్లో వ్యాధిని ఎలా గుర్తించాలి, ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలియజేసారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి జనార్ధన్, పలమనేరు నియోజకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బంగారు తురిచ్చి వాహనంలో భక్తులకు దర్శనం ఇచ్చిన కళ్యాణ వెంకన్న

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలంలోని శ్రీనివాస మంగాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో లక్ష్మి భూదేవి సమేత స్వామి శనివారం బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, టెంపుల్ సూపరింటెండెంట్ నర్రా ముని చంగాల్ రాయల్, ఆర్జితం ఇన్స్పెక్టర్ ఆనంబట్టు ధన శేఖర్ అర్చకులు దివి మురళి కృష్ణమాచార్య స్వామీ, రవి చంద్రన్ అధ్యాపక, లక్ష్మి రాజేష్ స్వామీ పరిచారిక, నాఘ్కూరి విష్ణుమూర్తి స్వామీ పరిచారిక, టెంపుల్ జమెదర్ చంద్రశేఖర్, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-పలమనేరు: రానున్న తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగానే సత్య ప్రసాద్‌కు తెలుగు సాహిత్య సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పి.తులసీ నాథం నాయుడు, పుష్ప శనివారం వినతి పత్రం అందించారు. విజయవాడలో మంత్రిని కలిసి సత్కరించి వినతి పత్రం అందించారు ఆయన వెంటనే స్పందించి లేఖను విద్యాశాఖ మంత్రికి పంపించి చర్చించి తప్పకుండా అన్ని పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మురళి పాల్గొన్నారు.

ఏఐటియుసి జాతీయ సమ్మేళనాలను జయప్రదం చేయాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పిలుపు

విశాలాంధ్ర-చిత్తూరు: ఏఐటియుసి జాతీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పిలుపునిచ్చారు. శనివారం ఉదయం చిత్తూరు పట్టణంలోని ఎన్‌టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏఐటియుసి నియోజకవర్గ సమావేశం సమావేశం సత్యమూర్తి అధ్యక్షతన జరిగింది. ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో విశాఖ మహనగరంలో జరుగుతున్నటువంటి ఏఐటియుసి జాతీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. వైజాగ్ స్టీల్ సెయిల్ లో విలీనం చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రాష్ట్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులందరికీ ఈఎస్ఐ పిఎఫ్ తో కూడిన భద్రత బోర్డును ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్మిక వర్గ హక్కులు విశాఖపట్నం ప్రైవేటీకరణ కాకుండా పోరాడుతూనే రాష్ట్రం విడిపోయిన తర్వాత విభజన హామీలను అమలు కోసం ఉద్యమం మించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు నిర్మాణానికి 15 వేల కోట్లు ఇస్తామని పార్లమెంట్లో ప్రకటించడం జరిగింది ఆ డబ్బులు గ్రాంటుగా ఇస్తున్నారా లేక అప్పుగా ఇస్తున్నారని స్పష్టంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి చిత్తూరు నియోజకవర్గ కార్యదర్శి దాసరి చంద్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమాదేవి గౌరవాధ్యక్షులు సత్యమూర్తి నియోజకవర్గ నాయకులు విజయ కుమార్ ఆర్ముగం రెడ్డి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రజిని అఫ్జల్ సివిల్ సప్లయిస్ యూనియన్ నాయకులు కృష్ణ ఐఎంఎల్ డిపో కార్యదర్శి కృష్ణ మున్సిపాలిటీ యూనియన్ నాయకులు నవీన్ మంగ నాయకులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థిని హత్యచేసిన హంతకులను అరెస్టు చేయాలి

శ్రీకాళహస్తిలో ఏఐఎస్ఎఫ్ నిరసన ప్రదర్శన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: కోల్ కత్తాలో వైద్య విద్యా ర్థిని హత్య చేసిన హంత కులను వెంటనే అరెస్టు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్, శ్రీకాళహస్తి ఏరియా కార్యదర్శి చందు డిమాండు చేశారు. వైద్య విద్యార్థిని హత్యను నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం శ్రీకాళహస్తిలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్, చందు మాట్లాడుతూ... దేశంలో రోజురోజుకి మహిళలపై హత్యాచారాలు పెరిగి పోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 78ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతోందన్నారు. దిశా, నిర్భయ, ఫోక్సో ఇలా ఎన్ని చట్టాలు వచ్చినప్పటికీ మహిళలకు రక్షణ లేకుండా పోవడం బాధాకరమన్నారు. చట్టాలన్నీ డబ్బున్న వారి చేతుల్లో చుట్టాలుగా మారుతున్నాయని వారు ఆరోపించారు. తల్లి జన్మనిస్తే డాక్టర్లు పున:ర్జన్మనిస్తున్నారని... అటువంటి డాక్టర్స్ పై లైంగిక వేధింపులు జరపడం చాలా బాధాకరమన్నారు. ఈ నెల 9వ తేదీన వైద్య విద్యార్థిపై అత్యాచారం జరిపి హత్య చేసినా బాధ్యులను ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదని వారు ప్రశ్నించారు. హత్యాచారానికి పాల్పడిన వారికి ఎంత పెద్ద అండదండలు ఉన్న వారి పైన చర్యలు తీసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సీబీఐకి అప్పగించిందని... వారు సమగ్ర దర్యాప్తు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఇటువంటి సంఘటనలు పున:రావృతం కాకుండా చూడవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పై ఉందన్నారు.అలాగే వైద్య విద్యార్థిని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు ప్రసాద్, బాబీ, చైతు, ముఖేష్, దినేష్, రాజేష్, విద్యార్థినులు, మహిళలు పాల్గొన్నారు.

రాహు-కేతు పూజల్లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయం లో నిర్వహించే రాహు-కేతు సర్పదోష నివారణ పూజల్లో శనివారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. మొదట ఆలయ అధికారులు ఈయనకు దక్షిణ గోపురం వద్ద సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ప్రత్యేక రాహు-కేతు పూజల అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ గోపి,ఆలయ అసిస్టెంటు కమిషనరు మల్లిఖార్జున ప్రసాద్, సీఎస్వో, సూపరింటెండెంటు నాగభూషణ్ యాదవ్, ఆలయ తనిఖీదారు హరిబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులకు రక్షణ ఎక్కడ?

విశాలాంధ్ర-గూడూరు: ప్రజల ప్రాణాలను కాపాడే డాక్టర్లకే రక్షణ కరువైందని గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెంట్ షరీనా డిమాండ్ చేశారు .గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వద్ద ప్రభుత్వ , ప్రైవేటు వైద్యులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. కలకత్తాలో జూనియర్ డాక్టర్ పై అత్యాచారం ,హత్య సంఘటనను నిరసిస్తూ గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో వైద్యులు 24 గంటలపాటు వైద్య సేవలు నిలిపివేసి తమ సంఘీభావం తెలియజేశారు. ప్రైవేటు డాక్టర్లు వీరికి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెంట్ షరీనా మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను రక్షించే వైద్యులకి రక్షణ కరువైందని పేర్కొన్నారు. కలకత్తాలో జూనియర్ డాక్టర్ పై అత్యాచారం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. డాక్టర్లు లేకపోతే సమాజం ఉండదని ఇటువంటి దురదృష్టకర సంఘటనలో జరగకుండా ప్రభుత్వం కఠినమైన చట్టాలు తీసుకురావాలని కోరారు. ఈ నిరసనలో డాక్టర్లు రాజా ,హరికృష్ణ ,జనార్దన్ రెడ్డి, రోహిణి, మైథిలి, స్వరాజ్యం, రామకృష్ణారావు, బ్రహ్మయ్య, తనూజ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐటీయుసి జాతీయ సమ్మేళనాలను జయప్రదం చేయండి

జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్, నగిరి: చిత్తూరు పట్టణంలోని ఎస్‌టియు కార్యాలయంలో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన ఏఐటియుసి నియోజకవర్గ సమావేశం సత్యమూర్తి అధ్యక్షతన జరిగింది. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో విశాఖ మహానగరంలో జరుగుతున్నటువంటి ఏఐటియుసి జాతీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. వైజాగ్ స్టీలు సెయిల్‌లో విలీనం చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రాష్ట్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులందరికీ ఈఎస్ఐ మరియు పిఎఫ్‌తో కూడిన భద్రత బోర్డును ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్మిక వర్గ హక్కులు విశాఖపట్నం స్టీలు ప్లాంటు ప్రైవేటీకరణ కాకుండా పోరాడుతూనే రాష్ట్రం విడిపోయిన తర్వాత విభజన హామీలను అమలు కోసం ఉద్యమించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుకు నిర్మాణానికి 15 వేల కోట్లు ఇస్తామని పార్లమెంట్లో ప్రకటించడం జరిగింది. ఆ డబ్బులు గ్రాంటుగా ఇస్తున్నారా లేక అప్పుగా ఇస్తున్నారని స్పష్టంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య చిత్తూరు నియోజకవర్గ కార్యదర్శి దాసరి చంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ రమాదేవి, గౌరవాధ్యక్షులు సత్యమూర్తి, నియోజకవర్గ నాయకులు విజయ్ కుమార్, ఆర్యాగం రెడ్డి, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రజిని, అఫ్జల్, సివిల్ సప్లయిస్ యూనియన్ నాయకులు కృష్ణ, ఐఎంఎల్ డిపో కార్యదర్శి కృష్ణ, మున్సిపాలిటీ యూనియన్ నాయకులు నవీన్, మంగ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నానికే 32 పాఠశాలలకు తాళాలు

ప్రభుత్వ పాఠశాలలో తగ్గుతున్న విద్యార్థుల హాజరు శాతం

విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధి లోని 32 ప్రాథమిక పాఠశా లలు శనివారం మధ్యాహ్నంకే మూత పడ్డాయి. రెండు రోజు లు పాటు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడంతో ఒక్కొక్క ఉపాధ్యా యుడు ఉన్న పాఠశాలు మధ్యాహ్నంకే మూత పడ్డాయి. పులికాట్ తీరప్రాంతాలలో అయితే ఉపాధ్యాయులు సక్రమంగా విధులు హాజరు కావడం లేదని పలువురు అంటున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య రోజు రోజుకి గణనీయంగా తగ్గుముఖం పడుతోంది. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నైపుణ్యం కొరత ఏర్పాడడంతో ప్రస్తుతం విధ్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు పరుగులు తీస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

ప్రాణం పోసే వైద్యుల ప్రాణాలను తీయడం దారుణం

విశాలాంధ్ర-కార్వేటినగరం: ప్రాణం పోసే వైద్యులు దేవుళ్లతో సమానమని అభి వర్ణించే రోజుల్లో కామంతో కళ్ళు మూసుకుపోయి ప్రాణా లు తీయడం దారుణమని కార్వేటినగరం సామాజిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ అన్నారు. కోల్కత్తాలో వైద్య సిబ్బంది పై జరిగిన అత్యాచారానికి శనివారం సీహెచ్‌ఎస్ వైద్య సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నగర వీధుల్లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని అక్కున చేర్చుకుని ప్రాణాలను కాపాడే వైద్య సిబ్బందిని కామాందుడు అతి కిరాతకంగా అత్యాచారం చేసి దారుణంగా ప్రాణాలు తీశాడని అలాంటి నిందితుడ్ని కఠినంగా శిక్షించాలని లేదా బహిరంగంగా ఉరి తీయాలని డిమాండు చేశారు. అతనికి విధించిన శిక్షణ చూసి ఇతరులు మహిళల పట్ల అనుచితంగా వ్యవహరించడానికి భయపడాలన్నారు. ఇలాంటి సంఘటనలను అరికట్టేందుకు మెడికల్ సిబ్బందు వెనుకాడ బోరని హెచ్చరించారు. అనంతరం సీహెచ్సీ ఆరోగ్య కేంద్రం నుంచి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ శృతీబాఫ్యుం. డాక్టర్ దివ్య. డాక్టర్ స్మృతి. డాక్టర్ స్మృతి. డాక్ యూసఫ్, పలువురు పాల్గొన్నారు.

చిత్తూరులో జూనియర్ డాక్టర్లు నిరసన

సంఘీభావం తెలిపిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చిత్తూరు: కోల్ కత్తాలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారానికి నిరసన గా శనివారం చిత్తూరులోని జూనియర్ డాక్టర్లు వైద్య సేవలను బహిష్కరించి నిరసన చేపట్టారు . చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జూనియర్ డాక్టర్లు ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. జూనియర్ డాక్టర్లు నిరసన కు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ సంఘీభావం తెలిపి నిరసన లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు.

హైవే పనులు పరిశీలన

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలంలోని జాతీయ హైవే పనులు నర్తన నడకన నడుస్తున్నవి దీనిపై స్పందించిన స్థానిక తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఈ శనివారం బొమ్మసముద్రం వద్ద నిర్మిస్తున్న రైల్వే వంతెన పనులను పరిశీలించారు. అక్కడి అధికారులతో మాట్లాడి పనిని వేగవంతం చేయాలని కురుమాయించారు కనీసం ప్రత్యామ్నాయ రోడ్డు కూడా నిర్మించకుండా వాహనదారులను సుమారు 20 కిలోమీటర్లు రోడ్డు మళ్లించి నరహరి పేట చెక్‌పోస్ట్ వద్ద నుంచి కాట్పాడి వైపు కాట్పాడి నుంచి సేర్కాడ్ కూర్రోడు వద్దకు మళ్లించడం వాహనదారులకు చాలా ఇబ్బంది కలిగిస్తున్నారని వాహనదారులు కంప్లైంట్ చేయడంపై స్పందించిన తహసిల్దార్ తమ సిబ్బంది ఆర్ఐ వీఆర్వోలతో కలిసి వెళ్లి హైవే నిర్మాణ అధికారులతో చర్చించి సాధ్యమైనంత తొందరగా పని పూర్తి చేయాలని అదేవిధంగా పక్కనే ప్రత్యామ్నాయ రోడ్డు ఏర్పాటు చేయాలని కురుమాయించారు

తోగరమూడి గ్రామ రెవెన్యూ సహాయకుడు మృతి

విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని తోగరమూడి గ్రామ రెవెన్యూ సహా యకుడు పి.శ్రీనివాసులు (63) చెన్నై లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెంది నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. విషయం తెలుసుకున్న డిప్యూటీ తహసీల్దారు గోపిరెడ్డి తహసీల్దారు కార్యల యంలో రెవెన్యూ అధికారులతో కలిసి శ్రీనివాసులు మృతిపట్ల సంతాపం తెలిపారు.

మున్సిపల్ షాపులు వేలం పాట

విశాలాంధ్ర-నాయుడు పేట: నాయుడుపేట మున్సిపల్ సమావేశం భవనమునందు శనివారం కమిషనర్ జనార్ధనరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ షాపులకు వేలం పాటలు నిర్వహించారు. నేదురుమల్లి జనార్ధనరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ నందు 1,4,5,11,15 నెంబరు షాపులు ఖాళీగా ఉన్నాయి. ఈ షాపులకు వేలం పాటలు నిర్వహించారు. షేక్ పర్వీన్, చింతల వెంకటేశ్వర్లు, వేనాటి చంద్రారెడ్డి, కొరివి సుబ్రహ్మ ణ్యం, కాపులూరు అనిల్ కుమార్ షాపులను బహిరంగ వేలంలో 18,762 రూపాయలు చెల్లించేలా వేలంపాట పాడి షాపులు దక్కించుకున్నారు. క్రమం తప్పకుండా నెలనెలా మున్సిపాలిటీకి అద్దెలు చెల్లించాలని కమిష నర్ దుకాణదారులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ మేనేజర్, వైస్ చైర్మన్ ఎస్.కె.రఫీ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-కోట: పీజీ వైద్య విద్యార్థినిపై అఘాయత్యానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలంటూ శనివారం కోటలోని సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సిబ్బంది శనివారం అత్యవసర సేవలు మినహా ఓపిని బహిష్కరించి రెండు గంటల పాటు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాత్రిపూట విధులు నిర్వహించే మహిళా డాక్టర్ల కు భద్రత కల్పించాలని అలాగే బాధిత వైద్యురాలకు న్యాయం జరగాలని ఘటనకు బాధ్యులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ రూప, జనరల్ సర్జన్ మునిశేఖర్ రెడ్డి, వైద్యులు రాజశేఖర్ రెడ్డి, పృధ్వి, గీతా మాధురి,డోంప్రియా రావు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలం లోని సీనియర్ జర్నలిస్టు ఈ.కామేశ్వర్ కుటుంబానికి సహచర మీడియా మిత్రులు శనివారం ఆర్థిక సాయం అందజేశారు. కామేశ్వర్ పాకాల మండలంలో జర్నలిస్టుగా పని చేస్తూ ఈ నెల ఆరవ తేదీన గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో శనివారం సహచర జర్నలిస్టులు, మిత్రులు అతడి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. 20వేల రూపాయల ఆర్థిక సాయాన్ని ఆయన తల్లి కాంతమ్మ చేతికి అందజేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాకాల మండల జర్నలిస్టులు పాల్గొన్నారు.

తిరుమలలో హాకర్ల మధ్య ఘర్షణ

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమలలో హకర్ల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది నందకం అతిధి గృహం వద్ద గాజు బాటిల్‌తో దాడి చేసుకున్నారు మద్యం మత్తులో రోడ్డుపై వీరంగం సృష్టించారు దీంతోభక్తులు ఏం జరుగుతుందో తెలియదు భయాందోళనకు గురయ్యారు పోలీసులు స్థానికులు మద్యం మత్తులో ఉన్న యువకులను నిలువరించారు మద్యం మత్తులో తిరుమల కి వచ్చారా లేదా తిరుమలలోనే మద్యం సేవించారా అనేది విచారణలో తెలియాల్సి ఉంది.

ఉప రాష్ట్రపతికి స్వాగతం పలికిన పీసీ రాయులు

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ దంపతులకు రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా సభ్యుడు, కస్తూర్బా గాంధీ ట్రస్ట్ అధినేత పీసీ రాయులు ఉపరాష్ట్రపతికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా రాజకీయ పరిస్థితులను ఆయనకు వివరించారు. అనంతరం నెల్లూరు జిల్లాలో జరిగినే అక్షర విద్యాలయ క్యాంపస్, స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం, స్వర్ణ భారత ట్రస్ట్ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు ఉపరాష్ట్రపతి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయల్దేరి వెళ్లారు.

కోరం లేక యాకశిరి స్కూల్ కమిటీ ఎన్నిక మళ్లీ వాయిదా

విశాలాంధ్ర-చిట్టమూరు: చిట్టమూరు మండలం యాకసిరి ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ ఎన్నిక మళ్లీ వాయిదా పడింది.3,6 తరగతులకు కోరం లేక వాయిదా వేసినట్లు ఎంఈఓ-2 కేవీ ప్రసాద్ తెలిపారు. ఈనెల 8న నిర్వహించిన స్కూల్ కమిటీ ఎన్నికల్లో కోరం లేక వాయిదా పడ్డ ఎన్నిక మళ్లీ వాయిదా పడింది.ఎంఈఓ కెవి ప్రసాద్ అందించిన సమాచారం మేరకు గత వారంలో వాయిదా పడ్డ 3,4,5,6,9 తరగతుల ఎన్నికకు శనివారం మళ్లీ ఎన్నికలు నిర్వహించగా 4,5,9 తరగతులకు కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని, 3,6 తరగతులకు కోరం లేకపోవడంతో మళ్లీ ఎన్నికను వాయిదా వేసినట్లు తెలిపారు. మళ్లీ ఎన్నిక ఎప్పుడనేది ప్రకటిస్తామన్నారు.

శ్రీసిటీలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 19 న శ్రీసిటీలో పలు పరిశ్రమలకు భూమి పూజ, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులతో సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి పర్యట ఏర్పాట్లు ముమ్మరం చేయాలని ఆదేశించారు. రేణిగుంట విమానాశ్రయంలో శనివారం మధ్యాహ్నం ఎస్పీ సుబ్బరాయుడు తో కలిసి ముందస్తు భద్రత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. 8 పరిశ్రమలకు భూమి పూజ, 16 పరిశ్రమల ప్రారంభానికి, 5 పరిశ్రమలకు ఎంఓయులు ముఖ్యమంత్రి చేతుల మీదుగా జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా సూచిస్తూ హెలిప్యాడ్ ఏర్పాట్లు, అక్కడ షెడ్లు, భద్రత ఏర్పాట్లు సక్రమంగా చేపట్టాలని సూచించారు. శ్రీ సిటీ సమీపం వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుంచి ముఖ్యమంత్రి రోడ్డు మార్గాన శ్రీసిటీ లోని బిజినెస్ సెంటర్‌కు చేరుకుని భూమి పూజ, ప్రారంభోత్సవాలు పూర్తి అయిన తర్వాత ముఖ్యమంత్రి ఫాక్స్ కాన్ పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమైతారని తెలిపారు. అనంతరం పలువురు పరిశ్రమల సీఈఓలతో సమావేశంలో పాల్గొంటారని అన్నారు. కాన్ఫరెన్స్ హాల్ నందు, భూమి పూజ, పరిశ్రమలను ప్రారంభించనున్న ప్రాంతంలో మైక్ ఏర్పాట్లు, పవర్, అధునాతన అంబులెన్స్ ఏర్పాటు, భద్రత తదితర ఏర్పాట్లు ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ భద్రతా పరమైన అంశాలలో ఎలాంటి రాజీ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ శ్రీ సిటీలో జరుగుతున్న పలు ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి లు కులశేఖర్, విమల కుమారి, ఆర్డీఓ కిరణ్ కుమార్, జోనల్ మేనేజర్ ఏపీఐఐసి చంద్ర శేఖర్, జిల్లా ఇంఛార్జి పరిశ్రమల శాఖ అధికారి, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, ఆర్ అండ్ బి ఎస్ ఈ మధుసూధన్ రావు, శ్రీసిటీ ప్రతినిధులు ముకుంద రెడ్డి రెసిడెంట్ డైరెక్టర్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ గ్రామీణ ఉపాధి పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-పలమనేరు: గ్రామీణ ఉపాధి కూలీల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ఉపాధి పనులను వేగవంతం చేయాలని బహుజన రైతు, కూలీల సమైఖ్య పలమనేర్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు శివాడి గోవిందు, డి.వి. మునిరత్నం పేర్కొన్నారు. అందులో భాగంగా శనివారం పలమనేర్ పట్టణంలోని జాతీయ మానవ హక్కుల కార్యాలయం నందు సుబ్రమణ్యం అధ్యక్షతన నియోజకవర్గంలో అన్ని మండలాల ఉపాధి కూలీల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలా రోజు నుండి అధికారులు ఉపాధి పనులు ప్రజలకు కల్పించకుండా ఆలస్యం చేయడం వలన అనేకమంది చేయడానికి పనులు లేక అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రారంభం నుండి ఉపాధి కూలీలకు ఇస్తున్న కూలి రేట్లు కంటే అదనముగా చెల్లించాలని, కూలీలకు ప్రమాద బీమా, ఇన్సూరెన్స్, పరికరాలు, పని దినాలు పెంచాలని, పనిచేసే చోట మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం పర్మనెంట్ కమిటీని ఎంపిక చేశారు. గౌరవ అధ్యక్షులు బాలయ్య, అధ్యక్షులు శివాడి. గోవిందు, కార్యదర్శి డివి. మునిరత్నం, కోశాధికారి,డి. ప్రమీల, ఉపాధ్యక్షులు అమర నారాయణ, కోఆర్డినేటర్, మణి,పార్థసారధి, కో.కన్వీనర్లు టి. మునిరత్నం, పెరుమాళ్, సాంబశివ, కోటీశ్వర్, ఆది శేఖర్, చంద్రబాబుతో పాటు ఆరు మంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

భారీగా పెరిగిన జనసేన సభ్యత్వాలు

విశాలాంధ్ర-వెంకటగిరి: నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యాలయము నందు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లాలో ఈ మధ్య జరిగిన సభ్యత నమోదు కార్యక్రమంలో అఖిలభారత జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేముల పాటి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో గత సంవత్సరం 9 వేలుసభ్యత్వాలు ఉన్నటువంటి ఈ సభ్యత నమోదు కార్యక్రమం ఈ సంవత్సరం 36000 వరకు ఎక్కువ నమోదుకు కారణం అజయ్ కుమార్ వెన్నుదన్ను లతో జిల్లాలో ప్రతి జనసేన కార్యకర్త ఎంతో ఉత్సాహంగా పై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయటం జరిగినది అందుకు ప్రతినెల్లూరు జిల్లాలో ఉన్నటు వంటి 10 నియోజకవర్గాల జనసేన పార్టీ నియోజక వర్గాల ఇన్చార్జీలు మరియు జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు అందరూ హాజరై పై కార్యక్రమాన్ని ఎంతో దిగ్విజయంచేసినందుకు వారందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు. పై కార్యక్రమ మునకు కలువాయి మండలం నుంచి మరియు రాపూర్ మండలం నుంచి మరియు బాలయ్యపల్లి మండలం నుంచి సైదాపురం మండలం నుంచి దక్కిలి మండలం నుంచి వెంకట గిరి మున్సిపాలిటీ మరియు రూరల్ నుంచి వచ్చినటువంటి ప్రతి జనసేన కార్యకర్తకి నాయకులకు వీర మహిళలకి జనసేన పార్టీ నాయకులు తోట కృష్ణయ్య అందరికీ అభినందనలు తెలియజేశారు

వైద్యుల రక్షణ ప్రభుత్వ బాధ్యత

విశాలాంధ్ర-చంద్రగిరి: వైద్యుల రక్షణ, మరీ ముఖ్యంగా మహిళా వైద్య సిబ్బంది రక్షణ ప్రభుత్వ బాధ్యత అని చంద్రగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి (సిహెచ్ సి) సూపరింటెండెంట్ డాక్టర్ సి.అరుణ అన్నారు. పశ్చిమ బెంగాల్, కోల్కత్తాలోని ఆర్జెక్టర్ ఆసుపత్రిలో జూనియర్ మహిళా డాక్టర్పై జరిగిన అత్యాచారం, దారుణ హత్య ఘటనపై శనివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్, కొటాల పిహెచ్సీ వైద్యులు, వైద్య సిబ్బంది రోడ్డెక్కారు. మహిళా డాక్టర్పై జరిగిన ఘటన దారుణమనీ నినదిస్తూ మహిళా వైద్యుల భద్రత, ఆడపిల్లల భద్రత ప్రభుత్వ బాధ్యత అంటూ గొంతెత్తి నినదిస్తూ ర్యాలీగా టవర్ క్లాక్ వద్దకు చేరుకుని మానవహారం నిర్మించారు. దీంతో రోడ్డుకు నలువైపులా ట్రాఫిక్ స్థంభించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నైట్ డ్యూటీ చేస్తూ మహిళా డాక్టర్ అనుభవించిన నరకం అత్యంత దురదృష్టకరమన్నారు. బాధ్యులైన మృగాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డాక్టర్ హిమబింధు మాట్లాడుతూ పనిచేసే ప్రదేశంలో భద్రత లేనప్పుడు ఏ విధంగా మనగలమంటూ నిలదీశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ పి.శ్రీసస్యశ్రీ, డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ కె. కవిత, డాక్టర్, స్వర్ణలత, డాక్టర్ వి.రవీంద్రనాథ్ ఠాగూర్, డాక్టర్ బి.కీర్తి, డాక్టర్ కె. పావన్, డాక్టర్ షేవ్ జీనత్ పరానా, డాక్టర్ జె.ప్రియాంక, డాక్టర్ బి. కుసుమ, హెడ్ నర్స్ కళావతి, ఎంపిహెచ్ ఈశ్వరయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేని కలిసిన పలమనేరు సిఐలు

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని స్థానిక కార్యాలయంలో పలమనేరు అర్బన్ సీఐ నరసింహా రాజు, పలమనేరు రూరల్ (పెద్దపంజాణి, బైరెడ్డి పల్లి) సీఐ మురళీ మోహన్‌లు మర్యాద పూర్వకంగా శనివారం కలిశారు.

వైసీపీ పాలనలో యథేచ్ఛగా భూదోపిడీ

- ఆరు జిల్లాల్లో 18 వేల ఎకరాలను దోచేశారు
- వారంతా జైలుకు పోవడం ఖాయం
- గత ప్రభుత్వం అక్రమాలపై బీజేపీ నేతల ఫైర్

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: వైసిపి ఐదేళ్ల పాలనలో రాయలసీమలోని ఆరు జిల్లాలు, తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంతో సహా మొత్తం 18 వేల ఎకరాలను వైసీపీ నాయకులు దోచుకున్నారని బీజేపీ నేతలు మండిపడ్డారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో శనివారం బీజేపీ నాయకులు కోలా ఆనంద్, సామంచి శ్రీనివాస్, దగ్గుపాటి శ్రీహరిరావు మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వంలో వైసీపీ నాయకులు యదేచ్ఛగా భూదోపిడికి పాల్పడ్డారని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలనలోకి వచ్చాక బాధితులు వెలుగులోకి వచ్చారని వారు అన్నారు. ఈ భూదోపిడీ దారులు జైలుకి పోవడం తథ్యమని హెచ్చరించారు. ఒక్క శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఆరువేల ఎకరాలకు సంబంధించి.. దోపిడి దందాపై సాక్షాదారాలతో సహా తమ వద్ద ఉందని తెలియజేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో డీకేటీ, ప్రభుత్వ, దేవాదాయ శాఖ తదితర భూములను ఆక్రమించుకున్నారని ఆరోపించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు రెండుమాసాల ముందు పేద రైతుల దగ్గర ఎకరా రూ.6 లక్షలకు కొనుగోలు చేసి దానిని ఈ మధ్యకాలంలోనే రూ.60 లక్షల వరకు అమ్ముకున్నారని ఆరోపించారు. త్వరలోనే ఈ కుంభకోణాన్ని బయటపెడతామని అన్నారు. ఫ్యాన్ పార్టీ పాలనలో ఆనాటి తిరుపతి జిల్లా కలెక్టర్ పాత్ర ప్రధానమైనదన్నారు. మాజీ సీఎం జగన్ ఆధ్వర్యంలోనే ఇదంతా జరిగిందని తెలియజేశారు. ఇలాంటి ఎన్నో కుటుంబ కోణాలు రాష్ట్రవ్యాప్తంగా జరిగాయని చెప్పారు. వైసీపీ అక్రమాలు, అఘాయిత్యాలు, మోసాలు భరించలేక ప్రజలు తమ ఓటుతో గుణపాఠం చెప్పారని, కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని కొనియాడారు.

శ్రీ శనీశ్వర ఆలయాల్లో పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: మండలంలోని రాయలచెరువు గ్రామం చాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ శనీశ్వర ఆలయంలో శని త్రయోదశి సందర్భంగా ఉదయం 5 గంటలకు స్వామివారిని సుప్రభాతంతో మేల్కొల్పి నిరంతరం తైలాభిషేకం నిర్వహించారు. తైలాభిషేకంలో పాల్గొనుటకు ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. శనికి ప్రీతిపాత్రమైన దినం శనివారం అదే రోజు శని త్రయోదశి రావడంతో శని గ్రహ దోష నివారణార్థం, అర్థమశని, ఏలాటి శని, అర్థాష్టమ శని గ్రహాలు నడుస్తున్న భక్తులు శని త్రయోదశి రోజున శ్రీ శనీశ్వర స్వామి వారికి తైలాభిషేకం చేసి శాంతిహోమాలు నిర్వహిస్తే శుభం కలుగుతుందని, శని గ్రహ దోష నివారణతో విద్యా, ఉద్యోగం, కుటుంబం, ఆరోగ్యం అన్నిట్లోనూ శుభాలు కలుగుతాయని పూజలు చేశారు. వచ్చిన భక్తులకు ఆలయ ధర్మకర్త ఉంగరాల సుబ్రహ్మణ్య శర్మ శని నివారణ పూజలు, శాంతి హోమం, గణపతి హోమం, స్వామి వారి పాదుకులకు నువ్వులతో అర్చన చేయించారు. ఆలయల్లో నిరంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఎస్టీ కమిషను సభ్యునికి వీడ్కోలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జాతీయ ఎస్టీ కమిషను సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్, ఆయన కుమారుడు తరుణ్ హుస్సేనాయక్ దంపతులకు శనివారం రేణిగుంట విమానాశ్రయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప వీడ్కోలు పలికారు. జాటోతు హుస్సేన్ నాయక్ తిరుపతి పర్యటన ముగించుకుని వెళుతున్న సందర్భంగా డాక్టర్ చంద్రప్ప వీరికి రేణిగుంట విమానాశ్రయంలో దుశ్శాలువతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఈయనతో పాటు గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఎంఈఓ హేమమాలినికి ఘన సన్మానం

విశాలాంధ్ర -పిచ్చాటూరు: కీ. శే పరసా కస్తూరి రత్నం వారి 4వ వర్ధంతి సందర్భంగా కస్తూరి ఫౌండేషన్, నాయుడుపేట వారు ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డోలా బాల వీరాంజనేయస్వామి వారి ఆధ్వర్యంలో విద్యాశాఖలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన పిచ్చాటూరు ఎంఈఓ హేమమాలిని వారిని మరియు ఉపవిద్యాశాఖధికారిణి శాంతి వారిని మరియు చదలవాడ సుచరిత వారిని మంత్రివర్యులు సన్మానించడం జరగింది. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే మరియు ప్రముఖులు, అతిథులు పాల్గొన్నారు.

నేడు జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, వీరమహిళలు, జనసైనికులు, క్రియాశీలక సభ్యులు, కార్యకర్తలు ఆదివారం తిరుచానూరు వద్దగల ముక్కు కళ్యాణ మండపంలో జరిగే పార్టీ ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మనమందరం ఉమ్మడిగా కన్న కల నెరవేరిన తరుణంలో ప్రతి ఒక్కరి కృషి, పట్టుదల, సుదీర్ఘ నిరీక్షణ తరువాత ఆసన్నమైన ఈ అరుదైన ఘనతను స్మరించుకుని, ఈ కూటమి విజయంలో కష్టపడిన ప్రతి కార్యకర్తను గౌరవించు కొనడానికి జనసేనపార్టీ చంద్రగిరి నియోజకవర్గం ఇన్చార్జి తరఫున అందరికీ హృదయపూర్వక ఆహ్వానం పలుకుతున్నట్లు ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి ప్రతి ఒక్క జనసేన పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

విద్యార్థులకు బట్టలు పంపిణీ

విశాలాంధ్ర- సూళ్లూరుపేట: శ్రీహరికోట షార్ కేంద్రంలో ఆగస్టు 6, 2024 వ తేదీన "నేషనల్ స్పేస్ డే - 2024" ను పురస్కరించుకుని "ఇంటర్ స్కూల్ క్విజ్" పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో సూళ్లూరుపేట బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న శిమిడి హిమ హస్విని (10వ తరగతి), నలజాల యశస్విని (10వ తరగతి),వల్లా శశిక (10వ తరగతి), ఒంటిపులి అమృత లక్ష్మి(o2) విద్యార్థినులు మొదటి స్థానంలో గెలుపొందారు. ఈ విద్యార్థినులను ప్రోత్సహిస్తూ ఆచార్య ఆచార్య భరద్వాజ సేవా సంస్థ, సూళ్లూరుపేట వారు నగదు ప్రోత్సాహకం , ప్రశంసా పత్రం మరియు నూతన వస్త్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శేఖర్ , ఉపాధ్యాయులు మరియు ఆచార్య భరద్వాజ సేవా సంస్థ సభ్యులు ఎం ఎం చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌తో తొమ్మిదో తరగతి విద్యార్థిని మృతి

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం విరూపాక్షపురం గిరిజన కాలనీలో ఎస్.సంజన (14) అనే తొమ్మిదవ తరగతి విద్యార్థిని క్యాన్సర్ వ్యాధితో శనివారం మృతి చెందింది. విరూపాక్ష పురం గిరిజనకాలనీకి చెందిన సుజాత, మాలకొండయ్య దంపతుల కుమార్తె సంజన గుండేలిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతూ ఉండేది. గత కొంత కాలంగా ఈమె అనారోగ్యంతో బాధపడుతుండగా ఇటీవల ఆమెకు వైద్య పరీక్షలు చేయించగా క్యాన్సర్ అని తేలింది. సంజన మృతిచెందడంతో పాఠశాల ఉపాధ్యాయులు చెంచయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి విరూపాక్షపురం గిరిజన కాలనీకి వెళ్లి నివాళులు అర్పించారు.

హత్యాచార నిందితులను అరెస్టు చేయాలి

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర-పలమనేరు: కలకత్తాలో డ్యూటీలో ఉన్న డాక్టర్ పై హత్యాచారం చేసిన నిందితులను అరెస్ట్ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పలమనేరు నియోజకవర్గ కార్యదర్శి షేక్ బాబు సహాయ కార్యదర్శి బాలాజీ మాట్లాడుతూ రోజురోజుకి మహిళలపై కామాంధుల అరాచకాలు పెరిగిపోతున్నాయని 78 సంవత్సరాలు ఈ స్వతంత్ర భారతదేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దిశా, నిర్భయ, ఫోక్సో ఇలా ఎన్ని చట్టాలు వచ్చినప్పటికీ ఎటువంటి రక్షణ లేదని చట్టాలన్నీ డబ్బున్న వారి చేతుల్లో చుట్టాలుగా మారుతున్నాయని తెలిపారు. ఆగస్టు 9వ తేదీన వైద్య విద్యార్థిపై అత్యాచారం జరిగిన ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. అలాగే వైద్య విద్యార్థిని కుటుంబాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలనీ కోరారు. విద్యార్థులపై మహిళలపై అత్యాచారానికి పాల్పడిన ఎంత పెద్ద అండదండలు ఉన్న వారి పైన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సిబిఐ కి అప్పగించిందని వారు సమగ్ర దర్యాప్తు చేసి వైద్య విద్యార్థి పై లైంగిక వేధింపులకు పాల్పడి అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పలమనేరు నాయకులు రిషి మహేంద్ర విద్యార్థులు పాల్గొన్నారు.

తాగునీటి పైపు లీకేజీ సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ నందు గత ఐదు సంవత్సరాలుగా గత పాలకులు పటించుకోని మంచి నీటి సరఫరా పైపు లైను లీకేజ్ సమస్యను ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చొరవతో మున్సిపల్ సిబ్బంది శనివారం పరిష్కారం చేశారు. గత ఐదు సంవత్సరాల నుండి మంచినీటి పైపు లీకేజీ కారణంగా ఎన్టీఆర్‌నగర్ నందు నీరు వృధాగా పోతుండేది. పైపు లీకేజీ గురించి గత ప్రభుత్వంలో అనేక సార్లు చెప్పినా పటించుకున్న పాపాన పోలేదు. తెలుగుదేశం పార్టీ అధికారం రాగానే ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆదేశాలతో ఆ వార్డు ఇంచార్జి నెమళ్ళూరు బుజ్జి, వార్డు అధ్యక్షులు పూల శేఖర్, మున్సిపల్ కమీషనర్ రమేష్ బాబు దృష్టికి తీసుకొని రాగానే వెంటనే స్పందించిన కమీషనర్ రమేష్ బాబు సంబంధించిన విభాగంలోని సిబ్బందిని ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే చొరవతో సమస్యకు పరిష్కారం లభించడంతో ఎన్టీఆర్ నగర్ ప్రాంతంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేసి, ఎమ్మెల్యేకి, కమీషనర్‌కి, వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పైపు మరమ్మతులో మున్సిపల్ అధికారి సుధాకర్, సచివాలయం నుండి మౌనిక, మున్సిపల్ ఆఫీస్ నుండి ఫిట్టర్ తులసిరామ్, సహాయకులు గురవయ్య, గిరిబాబు, మహేంద్ర, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తనయుడు ఆరణి మదన్ పుట్టినరోజు వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి విష్ణు నివాసం ఆటో ట్యాక్సీ యూనియన్ల అధ్యక్షుడు రాజేష్ యాదవ్ ఆధ్వర్యంలో 1,000 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రాజేష్ యాదవ్, కృష్ణ యాదవ్, ఆనంద్ బాబు, శంకర్ యాదవ్, రాజేష్ నాయక్, పోలయ్య మురళి, సన్నీ, శెట్టిపల్లి శరన్ రాయల్ పాల్గొన్నారు.

పోలీసులు మేల్కొంటేనే ప్రజలకు ప్రశాంత నిద్ర

- ప్రజలు ప్రశాంతంగా నిద్రపోవాలంటే పోలీసులు శ్రమ పడాల్సిందే
- విధి నిర్వహణే లక్ష్యంగా అవిశ్రాంత ఎస్సై పి.వెంకట మోహన్

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: ప్రజలు ప్రశాంతంగా నిద్రపోవాలంటే దాని వెనుక పోలీసుల శ్రమ ఎంతో ఉంటుందనేది సామాన్య ప్రజలకూ తెలిసిన విషయమే. అదే నిబద్ధత, విధులపట్ల అంకితభావం కలిగిన పోలీసు అధికారి నియమితులైతే ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోగలుగుతారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న పుత్తూరు ఎస్సై పి.వెంకట్ మోహన్ విశ్రాంతి లేకుండా శ్రమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజా శ్రేయస్సే తన కర్తవ్యంగా విధులు నిర్వహిస్తున్నారు. పుత్తూరు అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధి ఎక్కువ.. పోలీసు సిబ్బంది తక్కువ. అర్బన్ పరిధిలో 27 వార్డులు 60 వేల జనాభా మండల పరిధిలో 14 పంచాయతీలు 50 వేలు జనాభా ఉన్నారు. ప్రస్తుతం శ్రీ ద్రౌపతి దేవి సమేత ధర్మరాజుల బ్రహ్మోత్సవాల సందర్భంగా పుత్తూరు పట్టణానికి విచ్చేస్తున్న అదనపు ప్రజానికంతో తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుండి మరో లక్ష మంది జనాభా విచ్చేస్తున్న సందర్భంలో ఎస్సై బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటి వరకు ఎస్సై వెంకట్ మోహన్ అలుపెరుగని ప్రజాసేవలో నిమగ్నమై పనిచేస్తున్నారు. గతంలో పుత్తూరు పోలీస్ స్టేషన్ నందు ఇద్దరు ఎస్ఐలు ఉండగా ప్రస్తుతం ఒక్కరే ఉన్నారు. అర్బన్ సీఐని కూడా ప్రభుత్వం ఇంకా నియమించలేదు. ప్రస్తుతం జరుగుతున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నడుపుటకు మరింత మంది పోలీసులు అవసరమైనప్పటికీ ఉన్న సిబ్బందిని తన శక్తి సామర్థ్యాలతో ఎలాంటి అవాంతరాలు లేకుండా ముందుకు తీసుకుపోవటానికి ప్రణాళికలు రూపొందించినట్లు పుత్తూరు ఎస్సై పి.వెంకట మోహన్ 'విశాలాంధ్ర' విలేఖరితో అన్నారు. పుత్తూరు పట్టణ పరిధిలో దాదాపు 5 కిలోమీటర్ల వరకు జాతీయ రహదారి ఉండటం వలన ప్రతిరోజు ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరగటం వలన పోలీసులకు నివేదిక రాయటానికి అదనపు భారం ఏర్పడుతుందని అదేవిధంగా తమిళనాడు సరిహద్దులు ఉండటం వలన జలపాతం కలిగిన సదాశివకోన, మూలకోన ఉండటం వలన ఆదివారాల్లో యాత్రికులు భక్తులు సదరుకోనలకు చేరుకోవటం అక్కడ జరిగే గొడవలను కూడా పోలీసులే ముందుండి పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది. ఇలాంటి మరెన్నో ప్రజలు మధ్య జరుగుతున్న ఘర్షణలకు పోలీసులకు అదనపు భారంగా మారుతుంది. ఇవన్నీటిని కూడా రాత్రి పగలు తేడా లేకుండా విశ్రాంతి పక్కన పెట్టి ప్రజాసేవ తన పరమావధిగా భావించి పోలీస్ అనే పదానికి అర్థాన్ని రూపొందించి సేవలందించడమే తన భాగ్యంగా భావిస్తూ పని చేస్తున్నామని తెలిపారు. తాను పుత్తూరు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కి ప్రజలు ధైర్యంగా వచ్చి ఫిర్యాదులు చేయొచ్చని తెలియజేస్తూ వచ్చానన్నారు. పాఠశాల స్థాయి నుంచి రాజ్యాంగాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పోలీసు ఉద్యోగం ద్వారా ప్రజలకు మేలు చేయగలనని విశ్వాసంతో పోలీసు ఉద్యోగంలో చేరి ప్రజలకు చేరువగా సేవలందించడంలో తనకెంతో సంతోషంగా ఉందని, ఈ నేపథ్యం పుత్తూరు శ్రీ ద్రౌపతి దేవి ధర్మరాజుల బ్రహ్మోత్సవాల సందర్భంగా కూడా సేవలందించడం తనకెంతో భాగ్యమని ఆయన తెలియజేశారు. మే 13, 2024లో జరిగిన అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలను కూడా తన పరిధిలో పై అధికారుల సహకారంతో ఎలాంటి అవాంతరాలు జరగకుండా ఎన్నికల నిర్వహణలో భాగంగా తన పరిధిలో ప్రశాంత వాతావరణముతో ఎన్నికలు జరపటానికి సిద్ధపడటంలో స్థానిక ప్రజలు సహకారం అందించడం సంతోషాన్నిచ్చిందని చెప్పుకొచ్చారు. ఇలాంటి పోలీస్ అధికారి పుత్తూరుకి రావడం తమకు ఎంతో ఆనందంగా ఉందని ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఉపరాష్ట్రపతికి ఘన స్వాగతం, సాదర వీడ్కోలు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ దంపతులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రేణిగుంట విమానాశ్రయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి ఘన స్వాగతం పలికారు. మంత్రితో పాటు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఐజీ రాజీవ్ కుమార్ మీనా, డీఐజీ షిమోషి బాజ్ పాయ్, ఎస్పీ సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, మున్సిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి మేయర్ శిరీష తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు ఉప రాష్ట్రపతి దంపతులకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం వారు ప్రత్యేక హెలికాప్టర్‌లో నెల్లూరు జిల్లాకు బయల్దేరి వెళ్లారు. అక్కడ పర్యటన అనంతరం ఉపరాష్ట్రపతి దంపతులు మధ్యాహ్నం 2.20 గంటలకు రేణిగుంట ఎయిర్ పోర్టు చేరుకున్నారు. అక్కడ నుంచి ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి వారికి వీడ్కోలు పలికారు. తిరుమల వేంకటేశ్వర స్వామి ప్రతిమను ఉప రాష్ట్రపతికి అందచేశారు.

రాహు-కేతు పూజల్లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో నిర్వహించే రాహు-కేతు సర్పదోష నివారణ పూజల్లో శనివారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. మొదట ఆలయ అధికారులు ఈయనకు దక్షిణ గోపురం వద్ద సాంప్రదాయబద్దంగా స్వాగతం పలికారు. ప్రత్యేక రాహు-కేతు పూజల అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణా మూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచ నం ఇచ్చారు. అదేవిధంగా స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంటు కమిషనరు మల్లికార్జున ప్రసాద్, సీఎస్వో, సూపరింటెం డెంటు నాగభూషణ్ యాదవ్, ఆలయ తనిఖీదారు హరిబాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం తమ్ముళ్లను పరామర్శించిన ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు

విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలోని తెలుగుదేశం నాయకులను కార్యకర్తలను పరామర్శించిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రులు, గుడిపాల మీదుగా అరుణాచలం గుడికి వెళుతూ గుడిపాల మండల కేంద్రంలోని తెలుగుదేశం నాయకులను మరియు కార్యకర్తలను పరామర్శించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు దుస్సాలవులతో అయిన పాత్రలను ఘనంగా సత్కరించారు.

భూ కబ్జాలపై సీబీఐ విచారణ జరపండి

-బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైసీపీ హయాంలో జరిగిన భూ కబ్జాలపై సీబీఐ విచారణ జరపాలని బారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ డిమాండు చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం 1977చట్టాన్ని ఫ్రీ హెూల్డ్ చేయడం వలన శ్రీకాళహస్తిలో వేల ఎకరాల భూదందాకు పాల్పడ్డారన్నారు. వైసీపీ భూ దందాలతో భావితరాల అభివృద్ధికి, ప్రభుత్వ ఆఫీసులకు సెంటు భూమిలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. జగన్ రెడ్డి పేద ప్రజల భూములు లాక్కోవాలనే దుర్దేశ్యంతో భూములు రీసర్వే పేరుతో ఫ్రీ హెూల్డ్ చట్టాన్ని రూపొందించారన్నారు. 20ఏళ్ల కంటే ముందు అసైన్ చేసిన భూములపై లబ్ధిదారులకు పూర్తి హక్కు కల్పిస్తున్నాం అనే చట్టం వెనుక ఉద్దేశ్యం ఏమిటి? పేదలకు మేలు చేయడమా? లేక... కొందరు వైసీపీ నాయకులు అప్పటికే గుర్తించిన పేద, బడుగు బలహీనర్గాలకు జీవనాధారం కోసం ప్రభుత్వం ఇచ్చిన భూములను బెదిరించి ఆన్ లైన్ లో తమ అనుచర్ల పేర్లుతో మార్పులు చేసుకొని లాక్కోవడం జరిగిందన్నారు. అధికార్లను అర్ధబలం, అంగ బలంతో లొంగదీసుకుని వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను స్వాహా చేశారన్నారు. పేదల పక్షాన ఉన్న ప్రభుత్వ అసైన్ భూములు, చుక్కలు భూములను ఫ్రీ హెూల్డ్ అంటే కొనుగోలుకు చట్టబద్ధత చేసుకొని, వైసీపీ పెద్దలు సొంతం చేసుకోవడం కోసమే చట్టం రూపొందించారన్నారు. వీటి అంతటికీ కారణం జగన్ రెడ్డి, టీం కారణమన్నారు. శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధు. వారి బందువులు, మిత్రులు వేలాది ఎకరాల భూమి కాజేశారన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో రాజీవ్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే అనుచరులు వేలాది ఇళ్ల పట్టాలు స్వాహా చేశారన్నారు. ఊరందూరులో గత ప్రభుత్వం ఇళ్ల పట్టాలు పంపిణీ లో వందలాది ఎకరాలు పేదల భూములు తమ అనుచరులు పేర్లతో అస్సైన్ చేసుకొని స్వాహా చేశారని ఆయన ఆరోపించారు. అక్కుర్తి, కమ్మకొత్తూరు పంచాయతీలకు చెందిన వందలాది చుక్కలు, అసైన్ భూములను ఫ్రీ హెూల్డ్ చేసుకొని కాజేశారన్నారు. వికృతమాల, గురవరాజు పల్లి, కరకంబాడి, వెంకటాపురం, అన్నస్వామి పల్లి మొదలైన పంచాయతీలలో అనేక ఎకరాలు ఫ్రీ హెూల్డ్ పేరుతో కోట్ల రూపాయలు దోచుకోవడం జరిగిందన్నారు. ఈ అక్రమాలపై సీబీఐ, ఈడీ విచారణ చేపట్టాలన్నారు. దీనిపై సమగ్ర విచారణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి, డిల్లీ బీజేపీ పెద్దల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సామంచి శ్రీనివాసులు, డాక్టర్ శ్రీ హరి రావు, జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, నవీన్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

సిఆర్‌ఓ, సప్తగిరి వసతి సముదాయాల వద్ద టీటీడీ ఈవో తనిఖీలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలోని సప్తగిరి సత్రాలు, సిఆర్ఓ కార్యాలయాన్ని టీటీడీ ఈవో జె శ్యామలరావు, అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, సీవీఎస్వో శ్రీధర్‌లతో కలిసి శనివారం తనిఖీలు చేశారు.మొదట సప్తగిరి సత్రాలు వద్ద గదులను పరిశీలించి కారిడార్లు, బాత్‌రూమ్‌లలో పరిశుభ్రత, స్విచ్‌బోర్డులు, జలప్రసాదం, పరుపులు, పరుపులు, మంచాలు, బెడ్‌షీట్లను ఆయన పరిశీలించారు. గదులను ఆధునీకరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, డీప్‌క్లీనింగ్ చేపట్టాలని అధికారులను ఈవో ఆదేశించారు. తరువాత యాత్రికులతో ఈవో మాట్లాడి కౌంటర్ల వద్ద గదుల కేటాయింపు ప్రక్రియను పరిశీలించారు.అనంతరం సెంట్రల్ రిసెప్షన్ కార్యాలయంలో భక్తులకు గదుల కేటాయింపు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే బోర్డు, ఇన్ఫార్మేషన్ కియోస్క్‌లను తనిఖీ చేయడంతోపాటు కర్ణాటక, కళ్లకురిచి నుంచి వచ్చిన భక్తులతో ఈవో మాట్లాడారు.భక్తుల సౌకర్యార్థం తిరుమలలో ఎన్నీ గదులు అందుబాటులో ఉన్నాయనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రదర్శించాలని సంబం ధిత అధికారులను ఆదేశించారు. పిఎసిలలో యాత్రికులకి లాకర్లు ఎన్ని అందుబాటులో ఉన్నాయనే విషయం అనౌన్స్‌మె ంట్లు చేయాలని, తద్వారా వాటి లభ్యతను బట్టి అవసరమున్న భక్తుల కు కేటాయించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ 2 సత్యనారాయణ, ఈఈలు వేణుగో పాల్, శ్రీనివాసులు, డీఈ (ఎలక్ట్రికల్) చంద్రశేఖర్, డిప్యూటీ ఈవో ఆర్2 హరీంద్రనాథ్, విజిఓలు రామ్ కుమార్, సురేంద్ర, ఏఈవో నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

"సామాజిక స్పృహ వున్నదే సిసలైన సాహిత్యం"

కేంద్ర సాహిత్య అకారమీ పురస్కార గ్రహీత మధురాంతకం నరేంద్ర

ఘనంగా శివేవారి దేవమ్మ, బాపురం గురురాజారావు పురస్కారాలు ప్రదానం - మేఘనాధ రెడ్డి "పాయిదరువులు" నవల ఆవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి: సామాజిక స్పృహ కల్గి వున్నదే అసలు సిసలైన సాహిత్యమని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత మధురాంతకం నరేంద్ర అన్నారు.శనివారం ఉదయం స్థానిక బైరాగిపట్టెడలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో, గంటా మోహన్ అధ్యక్షతన, సాహితీ పురస్కారాల ప్రదానం జరిగింది. పెద్ద ఎత్తున సాహితీ అభిమానులు. హాజరైన ఈ సభలో, శివేవారి దేవ మ్మ స్మారక కథాపురస్కారం శ్రీ మునిసురేష్ పిళ్ళై,బాలల కథా పుర స్కారం . కృష్ణస్వామిరాజు మరియు కూచిమంచి సాగేంద్ర గార్లకు అందజేసి సత్కరించారు. కె.వి. మేఘనాధరెడ్డి రచించిన "పాయి దరువులు" నవలను అతిధులు ఆవిష్కరిం చారు. అనంతరం, సమావేశంలో మధురాంతకం నరేంద్ర మాట్లాడుతూ, నేటి తరానికి పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెంపొందించాల్సి వుందని పేర్కొన్నారు. సాహిత్యానికి ప్రత్యేకంగా తెలుగు భాషలో పత్రిక లేకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మేఘనా ధరెడ్డి లాంటి యువరచయితలు విశేషంగా రాణిస్తున్నారని ప్రశంసి ంచారు.విశిష్ట అతిథి ఆచార్య ఆశాజ్యోతి మాట్లాడుతూ యువ రచయితలు తమ రచనల్లో సామాజిక వాస్తవికతను, సమకాలీన సమస్యలను చక్కగా ప్రతిబింబిస్తున్నారని ప్రశంసించారు. మానవీయ విలువల్ని, కుటుంబ సంబంధాల్ని, సామజిక చైతన్యాన్ని పెంపొందించాల్సిన బాధ్యత రచయితలపై వుందన్నారు అతిథి పలమనేరు బాలాజీ మాట్లాడుతూ పాయిదరువులు నవల గ్రామీణ నేపధ్యంలో, గిరిజన జీవితాలకు, అడవితో పెనవేసుకున్న వారి కష్ట సుఖాలకు దర్పణం పట్టిందన్నారు. చిత్తూరు మాండలకంలో ఈ నవల అందరినీ ఆకట్టుకుంటుందని తెలిపారు.కార్యక్రమంలో సాహితీ వేత్తలు సి.ఎన్.. చంద్ర శేఖర్ 'పల్లిపట్టు నాగరాజు, సాకం నాగరాజు, జిల్లేళ్ళ బాలాజీ, మౌని, కొత్వాల్ అమరేంద్ర, గరికపాటి రమేష్ బాబు తదితరులతో పాటు పెద్ద ఎత్తున సాహితీ అభిమానులు పాల్గొన్నారు.

జగన్‌కు దళితుల గురించి మాట్లాడే హక్కు లేదు: డొక్కా

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: దళితులపై దొంగ ప్రేమ నటించి చివరికి మొండి చేయి చూపించిన వైఎస్ జగన్‌కు దళితుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని టీడీపీ నేత, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాదరావు విమర్శించారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో నా ఎస్సీలు , నా ఎస్టీలు , నా బీసీలు అంటూ జగన్ మోసం చేశారన్నారు. హత్యా రాజకీయాలు చేసిన గత ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని దళిత సంఘాలు కలిసి వైసీపీ ప్రభుత్వ అరాచకాలపై దళితులకు చేసిన దగాపై కోర్టును ఆశ్రయించాలని పిలుపునిచ్చారు. దళితులను అత్యాచారాలు, హత్యలు చేసిన వారిని ప్రజాప్రతినిధులుగా కొనసాగించడం ఎంతవరకు సమంజసమని జగన్‌ను ప్రశ్నించారు. మాల, మాదిగలంతా అన్నదమ్ములమన్నారు. సుప్రీం కోర్టు వర్గీకరణ పై ఇచ్చిన తీర్పు ఆశాజనకంగా ఉందని తెలి పారు. ఇది ఎవరి గెలుపూ కాదని, రాజ్యాంగం గెలుపని స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన అధిక జనాభా ఉన్న మాలలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మాజీ మంత్రి చింతా మోహన్ వ్యాఖ్యలపై స్పందిస్తూ.. తన సమాధానం చింతా మోహన్ అభిప్రాయానికి అనుగుణంగానే ఉందని సమాధానం ఇచ్చారు. ఎందుకంటే చింతామోహన్ కోరినట్లు ఫస్ట్ ప్రిఫరెన్స్ మాలలకి ఇమ్మని.. తరువాతే తమ మాదిగలకు అవకాశం ఇమ్మని కోరుతున్నామన్నారు. తాను 30 ఏళ్ల మొక్కును తీర్చుకోవడానికి తిరుమలకు వచ్చానని.. మీడియాకు తెలిపారు. వైసీపీ దళితులకు చేసిన మోసం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం నేడు దళితులకు మంచి చేస్తుందని కొనియాడారు. ఈ విలేకరుల సమావేశంలో టీడీపీ నాయకులు రిటైర్డ్ ఎస్పీ పీసీ స్వామి, వాలముని , గంగాధరం, రామచంద్ర, బాలాజీ, సుబ్బయ్యు, రమేష్ పాల్గొన్నారు.